ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 24, అక్టోబర్ 2022 16 పేజీలు



## జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

కలెక్టర్ అనుదీప్

16లో...



# దివ్య వెలుగుల.. దీపావళి

**ఆనందోత్స వాలతో నేడు దీపావళి పర్వదినం**

ఖమ్మం (కల్చరల్), ప్రభాతవార్త : ఆనందోత్సాహంతో జాతి, కుల, మత, వర్గ బేదాలకు అతీతంగా సమైక్యంగా జరుపుకునే పండుగే దీవ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళి జరుపుకున్నారని రామాయణం చెపుతోంది.

2 లో..

# ఘోర రోడ్డు ప్రమాదం

**ఎదురెదురుగా ద్విచక్ర వాహనాల ఢీ**
**ఘటనా స్థలంలో తండ్రి కొడుకుతో పాటు చిన్నారి దుర్మణం**
**తెలంగాణ సరిహద్దు తునికిపాడులో ఘటన**



మధిర, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి వేగంగా ఢీ కొనడంతో తండ్రీ కొడుకుతో పాటు మరో చిన్నారి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మధిర మండలం ఆత్కూరు గ్రామ శివారు ఆంధ్ర సరిహద్దు తునికాపాడు సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది.

గ్రామస్తుల కథనం ప్రకారం.. తునికిపాడు గ్రామానికి చెందిన మధిర పట్టణంలోని ప్రధాన వీధిలో ఆపిల్ షూ మార్ట్ నిర్వహిస్తున్న కొమ్మినేని శ్రీకాంత్ తన భార్యతో కలిసి మధిర నుండి గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో తునికిపాడు గ్రామానికి చెందిన

2లో...






16లో...

## బొగ్గులారీలు సరైన మార్గంలో నిర్దేశ స్థానానికి చేరేలా చర్యలు

- లక్ష్యాలను అధిగమించి బొగ్గు సరఫరా చేయాలి
- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఫైనాన్స్, పీఅండ్‌పీ) ఎన్.బలరామ్




16లో...

## పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత

-ఏఎస్పీ రోహిత్‌రాజ్
-పోలీసుల ఆధ్వర్యంలో విజయవంతమైన ఉచిత మెగా వైద్యశిబిరం






# దివ్య వెలుగుల దీపావళి

(మొదటి పేజీ తరువాయి..)

చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాళికల శోభతో వెలుగొందే గృహంగణాలు, ఆనంద కోలాహాలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు దివ్య దీపావళి సోయగాలు ఈ పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి, దీన్ని నరక చతుర్దశిగా జరుపుకుంటారు.

**- దీపాలంకరణ, లక్ష్మీపూజ**

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సృజనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శంగా భావిస్తారు. మహిళా మణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. ఈ దీపావళి శరదృతువులో రావడం చేత విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహార్షి ఒక మారు దేవేంద్రుని అతిధ్యానికి వచ్చి ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించారు. ఇంద్రుడు దానిని తిరస్కార భావంతో తన వద్దనున్న ఐరావతం అను ఏనుగు మెడలో వేస్తా+డు. నఅది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహం చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యంను కోల్పోయి సర్వసంపదలు పొగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిన వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సర్వ సంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి. ఆ సమయంలో శ్రీ మహా విష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీ దేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా..? నీ భక్తులను కరుణించవా..? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూత్రిలోకాధిపతీ నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాదించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహార్షులకు మోక్షలక్ష్మీ రూపంగా విజయాన్ని కోరే వారికి విజయలక్ష్మీగా విద్యార్థులు నన్ను ఆరాధిసేనత విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా వారి సమసనత కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలిని అవుతానని సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజు మహాలక్ష్మీని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

గజ్జల మురళీకృష్ణ తన కూతరుతో కలిసి ద్విచక్ర వాహనంపై మధిర వైపునకు వెళ్తుతున్నారు. ఎదురెదురుగా వేగంగా వస్తున్న వాహనాలు అదుపుతప్పి ఢీకొనడంతో రెండు వాహనాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. శ్రీకాంత్ (35), అతని కుమారుడు (6) అక్కడికక్కడే మృతిచెందగా, మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న గజ్జల మురళీకృష్ణ కూతురు నాగలక్ష్మీ (5) కూడా అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మురళీకృష్ణను హుటాహుటిన విజయవాడకు తరలించారు. కొమ్మినేని శ్రీకాంత్ భార్య, కూతురుకు స్వల్ప గాయాలు అవడంతో వారిని స్థానికులు గంపలగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీపావళి పండుగ పురస్కరించుకొని బాణాసంచా కొనుగోలు కోసం వెళ్ళి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. కాగా ఈ ప్రమాదంతో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంపలగూడెం ఎస్‌హెచ్‌వో తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గంపలగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీపావళి పండుగ సంబురాలు జరుపుకునే క్రమంలో ఈ ప్రమాదం రెండు కుంటుంబాలకు దు:ఖాన్ని, విషాదాన్ని మిగిలిచింది.

# జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## కేసుల పరిష్కారం త్వరగా పూర్తవుతాయి హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**మరిపెడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మండలంతో పాటు సీరోలు, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు పోలీస్ స్టేషన్లకు చెందిన కేసులు సత్వర పరిష్కారానికి నోచుకోనున్నారు. మరిపెడ సర్కిల్ పరిధిలోని కేసులు పెండింగ్‌లో ఉండడంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన హైకోర్టు సబ్ కోర్టుకు అనుమతి మంజూరు చేసింది. మరో నాలుగు నెలల్లో ప్రజలకు న్యాయస్థాన సేవలు అందనున్నాయి. మండలంలో జూనియర్ సివిల్ కోర్టు ఎంపి కవిత మరియు డోర్నకల్ నియోజక వర్గం ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ కృషి ఫలితంగానే ఏర్పాటు కానుంది. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**అందుబాటులోకి న్యాయసేవలు**



**జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు**

మరిపెడ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో కొన్ని నెలల్లో సబ్‌కోర్టు రానుంది. ఈ పరిధిలోని రియల్టర్స్, భూవివాదాలు, తదితర క్రిమినల్ కేసులు సత్వరం పరిష్కారం కానున్నాయి.

**కేసులకు సత్వరమే పరిష్కారం లభిస్తుంది**
**మరిపెడ సిఐ. ఎన్ సాగర్**



మున్సి పాలిటీ కేంద్రంలో సబ్ కోర్టు ఏర్పాటు చేయడం ద్వారా పెండింగ్‌లో ఉన్న కొన్ని వేల కేసులకు సత్వరమే పరిష్కారం దొరుకుతుంది. ఐదు మండలాల ప్రజలకు, అధికారులకు ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది.

# జిల్లా పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ల మార్పు

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని జిల్లా పోలీస్ కార్యాలయం, మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ల పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు మార్పు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అధికారిక ఫోన్ నెంబర్లు ఇక నుండి పనిచేయవని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ నెల 25 నుంచి పోలీస్ అధికారులకు కేటాయించిన కొత్త ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఫోన్ నెం.87126 56900, ఎస్పీ సిసి నెం. 87126 56899, జిల్లా అదనపు ఎస్పీ నెం.87126 56901, ఏఆర్ డిఎస్పీ1 నెం. 87126 56907, ఏఆర్ డిఎస్పీ2 నెం. 87126 56908, మహబూబాబాద్ డిఎస్పీ నెం. 87126 56904, తొర్రూరు డిఎస్పీ నెం. 87126 56905, టాస్క్‌ఫోర్స్ సిఐ నెం. 87126 56913, ఆర్ఐ నెం. 87126 56915, మహబూబాబాద్ టౌన్ సిఐ నెం. 87126 56930, మహబూబాబాద్ టౌన్ ఎస్సై నెం. 87126 56931, మహబూబాబాద్ టౌన్ ఎస్సై1 నెం. 87126 56932, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నెం. 87126 56933, మహబూబాబాద్ ట్రాఫిక్ ఎస్సై నెం. 87126 56934, మహబూబాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై నెం. 87126 56935, మహబూబాబాద్ భరోసా సెంటర్ ఎస్సై నెం. 87126 56936, డోర్నకల్ సిఐ నెం. 87126 56940, డోర్నకల్ ఎస్సై నెం. 87126 56941, డోర్నకల్ పోలీస్ స్టేషన్ నెం. 87126 56942, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై నెం. 87126 56952, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నెం. 87126 56953, కేసముద్రం ఎస్సై నెం. 87126 56954, కేసముద్రం పోలీస్ స్టేషన్ నెం. 87126 56955, కురవి ఎస్సై నెం. 87126 56956, కురవి పోలీస్ స్టేషన్ నెం. 87126 56957, గూడూరు సిఐ నెం. 87126 56960, గూడూరు ఎస్సై నెం. 87126 56962, గూడూరు పోలీస్ స్టేషన్ నెం. 87126 56963, కొత్తగూడ ఎస్సై నెం. 87126 56964, కొత్తగూడ పోలీస్ స్టేషన్ నెం. 87126 56965, గంగారం ఎస్సై నెం. 87126 56966, గంగారం పోలీస్ స్టేషన్ నెం. 87126 56967, బయ్యారం సిఐ నెం. 87126 56970, బయ్యారం ఎస్సై నెం. 87126 56972, బయ్యారం పోలీస్ స్టేషన్ నెం. 87126 56973, గార్ల ఎస్సై నెం. 87126 56974, గార్ల పోలీస్ స్టేషన్ నెం. 87126 56975, దంతాలపల్లి ఎస్సై నెం. 87126 56976, దంతాలపల్లి పోలీస్ స్టేషన్ నెం. 87126 56977, పెద్ద వంగర ఎస్సై నెం. 87126 56978, పెద్దవంగర పోలీస్ స్టేషన్ నెం. 87126 56979, తొర్రూరు సిఐ నెం. 87126 56980, తొర్రూరు ఎస్సై1 నెం. 87126 56982, తొర్రూరు ఎస్సై2 నెం. 87126 56983, తొర్రూరు పోలీస్ స్టేషన్ నెం. 87126 56984, నెల్లికుదురు ఎస్సై నెం. 87126 56985, నెల్లికుదురు పోలీస్ స్టేషన్ నెం. 87126 56986, నర్సింహులపేట ఎస్సై నెం. 87126 56987, నరి స్ంహులపేట పోలీస్ స్టేషన్ నెం. 87126 56988, మరిపెడ సిఐ నెం. 87126 56990, మరిపెడ ఎస్సై1 నెం. 87126 56992, మరిపెడ ఎస్సై2 నెం. 87126 56993, మరిపెడ పోలీస్ స్టేషన్ నెం. 87126 56994, సీరోలు ఎస్సై నెం. 87126 56995, సీరోలు పోలీస్ స్టేషన్ నెం. 87126 56996, చిన్నగూడూరు ఎస్సై నెం. 87126 56997, చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ నెం. 87126 56998, జిల్లా పరిధిలో ఫిర్యాదు కోసం నెం. 87126 56999, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ పబ్లిక్ రిలేషన్ అధికారి (పిఆర్వో) నెం. 87126 56968 నెంబర్లకు ఆయా పరిధిలో సమస్యలను తెలపాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ఖిలావరంగల్‌ను సందర్శించిన

# ఒరిస్సా హైకోర్టు చీఫ్ జస్టిస్



**ఖిలావరంగల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

చారిత్రాత్మకమైన ఖిలావరంగల్ కోటను ఆదివారం ఒరిస్సా హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్ సిన్హా వారి కుటుంబ సభ్యులతో కలిసి కోటను సందర్శించి కోట అందాలను వీక్షించారు. ఈ సందర్భంగా వారికి తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ వారికి కాకతీయుల చరిత్రను కోట ప్రాముఖ్యతను కాకతీయుల పరాక్రమాలను వారికి పరిపాలన గురించి వివరించారు. అనంతరం వారు స్వయంభు దేవాలయాన్ని, ఏకశిలా కొండను, రాతికోట, మట్టికోట అక్కాచెల్లెళ్ల బావులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వారి వెంట వరంగల్ తహశీల్దార్ సత్యపాల్, ఖిలా వరంగల్ డిప్యూట్ తహశీల్దార్ ప్రవీణ్, ఆర్ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పోలీస్ అధికారులు వారి వెంట పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో అనిల్ ప్రతిభ

**గూడూరు, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో మండలంలోని కోబల్‌తండా శివారు మూడు గుడిశెలతండాకు చెందిన బోడ అనిల్ తన ప్రతిభను ప్రదర్శించి రజత పతకం సాధించాడు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న అనిల్ అండర్-18 జావలిన్‌త్రో విభాగంలో పాల్గొన్నాడు. వివరాలిలా ఉన్నాయి. ములుగు అథ్లెటిక్ స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని జెఎన్‌స్టేడియ ంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన జావెలిన్‌త్రో విభాగంలో మహబూబాబాద్ జిల్లా పక్షాన అనిల్ పాల్గొని 41.33 మీటర్ల లక్ష్యాన్ని సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈమేరకు తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు అనిల్‌కు సిల్వర్ మెడల్‌తో పాటు మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేసినట్లు కోచ్ చంద్రగిరి శివకుమార్ తెలిపారు. తన వద్ద శిక్షణ పొందుతున్న అనిల్ మహబూబాబాద్ జిల్లా పక్షాన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ద్వితీయస్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్న శివకుమార్ ఈ సందర్భంగా అనిల్‌ను అభినందించారు.

# వైద్యరంగంలో డా.ఉషారాణి సేవలు మరువలేనివి

**నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

నర్సంపేట ప్రాంతంలో ప్రముఖ డాక్టర్ చామర్తి ఉషారాణి చేసిన సేవలను మరువలేనివని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, అందరికి సుపరిచితులు, ఆకస్మికంగా మృతిచెందిన డా.చామర్తి ఉషారాణి సంతాప సభను బంధు మిత్రులు నర్సంపేట సిటిజన్ క్లబ్‌లో నిర్వహించగా హాజరైన ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో డాక్టర్ ఉషారాణి అందించిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్లతో పాటు నర్సంపేట ఐఎంఏ వైద్యుల బృందం, ఇతర సామాజి సేవాకర్తలు, మరియు, పట్టణ ప్రముఖులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం 9వ వార్డులో నివాసం ఉంటున్న ప్రొఫెసర్ గుంటి రవికుమార్ మామగారైన కీర్తిశేషులు జీజుల చంద్రమౌళి ఇటీవల మృతిచెందగా దశదిన కర్మకు హాజరై నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక కౌన్సిలర్లు, రాయుడు కీర్తి దుశ్యంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 23**

బతుకు జీవనంలో కుటుంబ పోషణ నిమిత్తం వ్యాపారం చేసే క్రమంలో అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోంటున్న సత్యనారాయణ (37) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కారేపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో పాన్ షాపు నిర్వహిస్తున్న తాళ్లపల్లి సత్యనారాయణ తను నివసిస్తున్న ఇంట్లోనే మధ్యాహ్న సమయంలో మరుగుదొడ్డిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మన్నపాలెంకు చెందిన సత్యనారాయణ కారేపల్లికి చెందిన రమాదేవిని వివాహం ఆడారు గత పది ఏళ్లుగా రైల్వే స్టేషన్‌సమీపంలో పాన్ షాపు నిర్వహించుకుంటున్నాడు వ్యాపారం సరిగా కొనసాగక పోవడంతోపాటు ఇతరత్రా పది లక్షల వరకు అప్పులు కావడంతో ఆర్థిక ఇబ్బందులు భరించలేకే ఉరి వేసుకున్నట్లుగా భావిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో టాయిలెట్‌కు వెళ్లిన సత్యనారాయణ గంటకు పైగా సమయం దాటినా బయటకు రాకపోవడంతో ఆయన కుమారుడు తలుపు తీసేందుకు అక్కడికి వెళ్లగా అనుమానం వచ్చి గోడపైనుండి చూడగా ఉరి వేసుకుని ఉన్నారు. మృతునికి ఇద్దరు అమ్మాయిలు, ఒక కుమారుడు ఉన్నారు. దీనికి సంబందించి కారేపల్లి ఎఎస్ఐ రాజకుమారి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైరా వ్యవసాయ మార్కెట్‌లో పెసలు కాటాలు వెంటనే వేయాలి: బొంతు

**వైరా,అక్టోబర్23,(ప్రభాతవార్త):**

వైరా వ్యవసాయ మార్కెట్‌లో 13 రోజుల నుంచి రైతులు పడిగాపులు కాస్తున్నా పెసలు కొనుగోలు చేసి కాటాలు వేయకపోవడంతో పెసలు వెంటనే కాటాలు వేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైరా మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రం అక్టోబర్12న ప్రారంభించారు కాని నేటి వరకు పెసలు కొనుగోలు జరగలేదన్నారు. శనివారం రైతులు ఆందోళన చేయడంతో ఆదివారం ఉదయం నుంచి



తేమశాతం చూసి పెసలు కాటాలు వేస్తామని అధికారులు హామీ ఇచ్చి నిర్లక్ష్యం చేయడంతో సరికాదని, పండుగ పూట మహిళా రైతులు మార్కెట్‌లో ఉండాల్సిన దుస్థితి దాపరించిందని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ప్రారంభించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని రైతులు చాలా తక్కువ ధరకు బహిరంగ మార్కెట్‌లో పెసలు అమ్ముకొని నష్టపోవడం జరిగిందన్నారు. పెసలు కాటాలు వేయాలని రైతులు ఆందోళన చేయడంతో మార్కెట్ సూపర్‌వైజర్ ప్రసాద్ మార్కెట్ కార్యాలయం వద్దకు వచ్చి సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. స్పందించిన అధికారులు వెంటనే రైతుల పెసలు కాటాలు వేయాలని మార్క్‌ఫెడ్ సిబ్బందిని ఆదేశించారు. దీంతో 3గంటల నుంచి రైతుల పెసలు కాటాలు వేయడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం కారనయదర్శి చింతనిప్పు చలపతిరావు, వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# 27న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**వైరా,అక్టోబర్23,(ప్రభాతవార్త):**

వైరా ఎఫ్‌టియు ఆఫీసులో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పులి వీరభద్రం అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి వై.బాబు, తెలంగాణ ప్రతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ లాల్‌మియా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు రవాణా రంగం కీలకంగా కలిగిన రంగంగా గుర్తింపు పొందిందని, వస్తువులు రవాణా ప్రజా రవాణా కల్పిస్తూ ప్రజలకు సౌకర్యార్థంగా



పనిచేస్తుందన్నారు. వస్తువులు, రవాణా, ప్రజా రవాణా కల్పిసూనత ప్రజలకు సౌకర్యార్థంగా పనిచేస్తుందని, ప్రధానంగా లారీ, బస్సు, ఆటో, ట్రాక్టర్ తదితర వాహనాలు ప్రజలకు నితనయం అందుబాటులో ఉంటున్నాయని అనానరు. ఈ రంగంలో డ్రైవర్ కం ఓనర్ సుమారుగా తెలంగాణ రాష్ట్రంలో 10లక్షల మంది పరోక్షంగా, 50లక్షల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక పన్నులు వేస్తూ చలానా రూపంలో వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ నెల27న తెలంగాణవ్యాప్తంగా ఆర్‌టివో ఆఫీసు ముదు ధర్నాలు చేయడానికి పిలుపునిచ్చింది. ఆ పిలుపులో భాగంగా వైరాలో జరిగే ఆర్‌టివో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.వెంకట్రామిరెడ్డి, ఉప్పునూతల శ్రీను, పులి వీరభద్రం, బత్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో యువకుడు

**రఘునాథపాలెం, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):**

పీకలదాకా మద్యం సేవించి ద్విచక్ర వాహనం ఢీకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న యువకుడి సంఘటన ఇది. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఆదివారం ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాండురంగాపురంలో జరిగిన ప్రమాద ఘటనపై పోలీసులు విచారణ నిర్వహించారు.వంశీ అనే యువకుడిని మద్యం మత్తులో ఉన్న యువకుడు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ద్విచక్ర వాహనం నడిపిన వీరాంజనేయులును పట్టుకొని మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించి పోలీసులకు అప్పగించారు. ఘటన స్థలాన్ని ఎసిఐ మౌలానా సందర్శించి, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**నడికూడ,(ప్రభాతవార్త):** కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి పూరెళ్ళ రాజు అనే వ్యక్తి మృతి చెందిన ఘటన చౌటుపర్తి గ్రామంలో జరిగింది. పూరెళ్ళ రాజుకు సంవత్సరం క్రితం పసరగొండ గ్రామానికి చెందిన అనన్యతో వివాహం కాగా డెలివరికి తన పుట్టింటికి వెళ్లిన కోడలు మళ్ళీ రాలేదు వారికి పాపా కూడా ఉన్నది.ఈ విషయంలో వారిద్దరి గొడవ కాగా క్షణికావేశంలో శనివారం మధ్యాహ్నం సమయంలో గ్రామ వాగు సమీపంలో పురుగుల మందు తాగాడు.

## గుండెపోటుతో జయరాజు మృతి



**రఘునాథపాలెం,అక్టోబర్ 23 (ప్రభాతవార్త):**

కామంచికల్ గ్రామానికి చెందిన జిల్లా సిపిఐ నాయకుడు కోట జయరాజు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. జిల్లా సిపిఐ సమితి మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి జయరాజు మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పుచ్చకాయల కమలాకర్,నువ్వుల మోహన్‌రావు, బొప్పి గాంధీ, ఉసికల రవి, దేవరపల్లి వెంకటకృష్ణ, షేక్ షాహీమ్, బొప్పి జారి, వాసు, జంగాల ఉపేందర్, బొప్పి యల్లయ్య, శ్రీకాంత్, కాళంగి ఉపేంద్ర పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):**

రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.....భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండి ఆంధ్ర రాష్ట్ర గుంటూరు జిల్లా ముచ్చర్ల ప్రాంతానికి వెళ్తున్న బూడిద లారీ ముచ్చర్ల క్రాస్ రోడ్ నుంచి పండితాపురం వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు సత్యనారాయణను వేగంగా వచ్చి ఢీ కొంది. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## పేకాట స్థావరంపై దాడి

**మధిర, అక్టోబర్ 23, (ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని నిదానపురం గ్రామం శివారులో పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై జి నరేష్ ఆదివారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి అక్కడ ఉన్న 5గురు వ్యక్తులను పట్టుకొని వారి వదనద నుండి రూ. 6,100లు నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అనారోగ్యంతో హమాలీ మేస్త్రి మృతి



**కల్లూరు,అక్టోబర్ 23, (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన హమాలి మేస్త్రీ బుర్రి లక్ష్మయ్య (85) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. లక్ష్మయ్య మృతి పట్ల జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు లక్కినేని రఘు, సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, సర్పంచ్ పెద్దబోయిన కృష్ణవేణి, సాయిన్ని రామారావు, సొసైటీ మాజీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, నారాయణరావు, కాకిత రామారావు, పురం వెంకటేశ్వరరావు, బుర్రి కనకయ్య, బోబోలు అప్పారావు తదితరులు బుర్రి లక్ష్మయ్య పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా తెరాస నాయకులు మట్టా దయానంద్ తదితరులు ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వైరా వ్యవసాయ మార్కెట్‌లో పత్తి దగ్ధం



**వైరా,అక్టోబర్23,(ప్రభాతవార్త):**

వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో షెడ్‌లలో రైతులు ఆరబోసిన పత్తి పంటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో 50 క్వింటాళ్ళ పత్తి దగ్ధమైంది. తల్లాడ మండలానికి చెందిన కొంతమంది రైతులు వర్షాల ప్రభావం వలన రైతులు పత్తి చేలలో తీసిన పత్తిని వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్ షెడ్‌లలో ఆరబోశారు. మార్కెట్‌యార్డ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు సిగరెట్ కాల్చి అగ్గిపుల్ల ప్రక్కన పడవేయడంతో ప్రమాదవశాత్తు పత్తికి నిప్పంటుకొని 50 క్వింటాళ్ళ పత్తి దగ్ధమైంది. దీంతో సుమారు రూ.5లక్షల ఆస్తి నష్టం జరిగింది. వెంటనే రైతులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను నిలుపుదల చేసి తీవ్ర నష్టం జరగకుండా అదుపుచేశారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పత్తి పంటకు నష్టపరిహారం ఇప్పించాలని రైతులు డిమాండ్ చేశారు.

# 26 నుంచి కామేపల్లి శివాలయంలో కార్తీకమాస ఉత్సవాలు







**కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి (శివాలయం) దేవాలయం నందు ఈ నెల 26నుండి కార్తీకమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ ఆదివారం తెలిపారు. ఉత్సవాలలో భాగంగా నిత్యాభిషేకాలు, స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా గత 8దశాబ్దాలుగా నిర్వహిస్తున్న కార్తీకమాస ఏకదశి పర్వదిన సందర్భంగా ఆలయంలో నవంబర్ 3న శివనామ ఏకాహం, 4న హరే రామ నామ ఏకాహం, 5న రామకృష్టాపురం గ్రామంలో సువర్చన అభయాంజనేయ స్వామి దేవాలయంలో రామనామ ఏకాహం, 6న స్థానిక షిర్డీ సాయిబాబా మందిరంలో సాయినామా ఏకాహంతో పాటు శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్రదీపాలంకరణతో పాటు ఆలయంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివాలయంలో నిత్య శివాభిషేకాలు జరుగుతాయని పాల్గొనదలచిన భక్తులు ఆలయంను సంప్రదించవల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆయన కోరారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: కోటంరాజు



**జనగామ టౌన్, ప్రభాతవార్త:**

జనగామ పట్టణంలోని టీడీపీ ఫంక్షన్‌హాల్‌లో జనగామ జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ భవన నిర్మాణ కార్మికుల ప్రతీ కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీ మేరకు బైక్‌లను పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. ఆదివారం జనగామ పట్టణకేంద్రంలోని టీడీపీ ఫంక్షన్‌హాల్‌లో భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈసభకు భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్ అధ్యక్షత న కోటంరాజు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇండ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని, సొంత స్థలం ఉంటే కార్మికులందరికి రూ. 5లక్షలు ఇంటి ఖర్చులకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అలాగే 50సంవత్స రాలు నిండిన కార్మికుల సంక్షేమ బోరునుంచి రూ. 5వేలు నెలనెలా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లానా యకులు సుంచు విజేందర్, కార్మికసంఘం కార్యదర్శి తాండ్ర ఆనందం, గంగరబోయిన మల్లేశ్‌రాజ్, ఆమరాజు బాబు, యాతంసమ్మయ్య, తుర్కపల్లి మల్లేశం, అన్నబోయిన రాజు, రాగల అంజయ్య, మంద సంపత్, పుష్ప, అంజమ్మ, కళ్లెపు కుమార్, నల్లయాగయ్య, తాళ్లపల్లి సైదులు, మంద నరసింహ, మాసారం భిక్షపతి, కొమ్ము మధు, గుర్రం రాజు, ఉత్తపు ఐలయ్య, ఉప్పోజు వెంకటేశ్వర్లు,కందుల సంజీవ, చెరుపెల్లి బాబు, మునిగి అనిల్, ఎడ్లభిక్షపతి పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌పార్టీలో యూత్ నాయకుల చేరిక



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

జనగామ జిల్లాలోని టీఆర్ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన యూత్‌నాయకులు, కార్యకర్తలు వందమంది జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరుతున్నామని వారు తెలిపారు. అనంతరం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా టీఆర్ఎస్‌పార్టీలో చేరిన వారికి తగు గౌరవం, గుర్తింపు ఉంటుందన్నారు. టీఆర్ఎస్‌పార్టీ మాత్రమే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని, బీమా సదుపాయం కల్పిస్తుందన్నారు. తాను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్టీలో చేరిన వారిలో శశికు మార్, చంటి, ప్రశాంత్, దిలీప్, సతీష్, ఈశ్వర్, రాకేష్, సుభాష్, భిక్షపతి, గణేష్, అభి, వార్దన్, సునీల్, సుమన్, శ్రీధర్, ప్రసాద్, శంకర్, విజయ్, హరీష్, మధు, అజయ్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, జనగామ మండలపార్టీ అధ్యక్షులు యాదగిరిగౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ప్రణీత్‌రెడ్డి, పార్టీ సీనియర్‌నాయకులు నామాల బుచ్చయ్య, బండ యాదగిరిరెడ్డి, పసుల ఏబేల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లుల వసూళ్లు వేగవంతం చేయండి: ఎడిఇ



**జఫర్‌గడ్, అక్టోబరు 23, ప్రభాతవార్త:**

మండలంలో విద్యుత్ వినియోగపు బిల్లుల వసూళ్లు వేగవంతం చేయాలని ఘన్‌పూర్ సబ్‌డివిజన్ ఏడీఈ గడ్డం సత్యనారాయణ ఆదేశించారు. సబ్‌డివిజన్ పరిధిలోని జఫర్‌గడ్ మండలంలో మొత్తం విద్యుత్ బకాయిలు ఒక కోటి 18లక్షలు రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం అక్టోబర్ నెల నిర్దేశిత లక్ష్యం 41లక్షల 73వేలు వసూళ్లు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 12లక్షల 91వేలు 31శాతం మాత్రమే వసూళ్లు జరిగాయన్నారు. ఇంకా ఈనెల లక్ష్యం 28లక్షల 82వేలు వసూళ్లు చేయాల్సి ఉందని, విద్యుత్ సిబ్బంది కేటాయించిన లక్ష్యాని ౨ త్వరగా పూర్తిచేయాలని కోరారు. వినియోగదారులు కూడా విద్యుత్‌సరఫరా వాడకం చార్జీలు బకాయిలు బాధ్యతతో చెల్లించి విద్యుత్‌సిబ్బందికి సహకరించాలని కోరారు. 101యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే నిరుపేద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమతమ కుల ధ్రువీకరణ పత్రాలను సంబంధిత ఏఈ కార్యాలయంలో అందించి ప్రభుత్వం అందించే రాయితీలను పొందాలన్నారు.

## తెలంగాణ రైతుసంఘం నూతన

**జనగామ,అక్టోబరు 23, ప్రభాతవార్త:**

తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకు కనకారెడ్డి, మూడ్ శోభన్ సమక్షంలో ఆదివారం నూతనంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాపర్తి సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య చందునాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏడుగురితో జిల్లా కార్యదర్శి వర్గం, 25మందితో జిల్లా కమిటీని ఎను ్నకోవడం జరిగిందని తెలిపారు.




## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను తక్షణమే చేపట్టాలి

**కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**



ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని టీఎస్ టీటీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ వీరునాయక్ ఆదివారం డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గాను ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. అట్టి కార్యక్రమం విజయవంతం కావాలంటే పాఠశాలలో విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్టుగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సత్వరమే చేపట్టాల్సిన అవసం ఎంతైనా ఉందన్నారు. భాష పండితులు, పిజికల్ డైరెక్టర్ పోస్టు అప్‌గ్రేడ్ చేయాలన్నారు. జీవో 317 ద్వారా అన్యాయం జరిగిన ఉపాధ్యాయుల ఆపిళ్ళను పరిష్కరించాలని కోరారు. పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలన్నారు.

## ఘనంగా ధన్వంతరి భగవాన్ జయంతి వేడుకలు



**జనగామ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాకేంద్రంలో నాయీబ్రాహ్మణసంఘం కేంద్ర కార్యాలయంలో నాయిబ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి భగవాన్ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధన్వంతరి భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం నాయిబ్రాహ్మణులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా నాయిబ్రాహ్మణుల సమక్షంలో ధన్వంతరి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల గణేష్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, జనగామ మండల నాయకులు యాదగిరి, భాస్కర్, ఎల్లయ్య, శరత్, సంతోష్ పాల్గొన్నారు.

## సీపీఐ కార్యకర్త కృష్ణకు ఘన నివాళి



**బోనకల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**

మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్త పరసగాని కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయన సంస్మరణ సభను నిర్వహించారు. ఆర్ఎండబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ పార్టీలో నిబద్ధతతో పనిచేసి ఇద్దరు కుమారులను గ్రామీణ వైద్యులుగా తర్చిదిద్దారన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, ఏలూరు పూర్ణచందు, ఆర్ఎంపీడబ్ల్యు, ఏటీఎస్ నాయకులు ఎస్వి రామారావు, కొంగర గోపి, షేక్ ముసి, మరీదు కిషోర్, సిలివేరి కిషక్షర్, మరీదు రవి, కృష్ణ కుమారులు, గ్రామీణ వైద్యులు పరసగాని నాగేశ్వరరావు, పరసగాని పుల్లారావులు పాల్గొన్నారు.




## పాత అంజనాపురంలో ప్రత్యేక శిబిరం

సుజాతనగర్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:




మహిళా శిశు పోషఖ ఆహార లోపాలపై అవగాహన కార్యక్రమాన్ని పాత అంజనాపురం గ్రామంలో నిర్వహించారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఏడవరోజు భాగంగా అగ్రికల్చర్ కాలేజీ అశ్వారావుపేట చివరి ఏడాది విద్యార్థులు పోషకాహారలోపంపై అవగాహన కల్పించారు. నేటి కాలంలో ప్రజలకు పోషక ఆహారంపై సరైన అవగాహన లేదని విద్యార్థులకు చెప్పారు. వారికి అవగాహన కల్పించే బాధ్యతను నేటి విద్యార్థులే సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిద్దప్ప, డాక్టర్ రమేష్, శిరీష, డాక్టర్ రెడ్డి ప్రియ, డాక్టర్ స్నేహలతా, 104 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో పండ్లు, అన్నదానం

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:



జ్యోతి అనాథవృద్ద ఆశ్రమంలో వికాస తరంగిణి కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిఒచిన ఆచార్య తిరునక్షత్రం కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, తహసీల్దార్ రామకృష్ణ, పట్టణ ప్రముఖులు కొదమసింహం పాండురంగాచార్యులు, కొదుమూరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, కేవీ చలం, రజాక్, వి.నాగేశ్వరరావు, పీఎస్ వెంకటేశ్వరబాబు, రమాదేవి, రాజ్యలక్ష్మీ, భిక్కులు పాల్గొన్నారు. సమాజంలో వికాస తరంగిణి అందిస్తున్న వివిధ సేవలను అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వివరించారు. అనంతరం అక్కడ తదియారాధన కార్యక్రమంలో వారికి పండ్లు, అన్నప్రసాదం చేశారు. ఈ నెల 26వ తేదీన తిరునక్షత్రం రోజున రైల్వే రామాలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయని చెప్పారు.

## మృతి చెందిన శేఖర్‌కు పాత్రికేయులు బియ్యం పంపిణీ

ఆళ్ళపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకు చెందిన పరమ శేఖర్(37) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం శేఖర్ దశదిన కర్మల కార్యక్రమానికి స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై, మృతుడి భార్య భాగ్యమ్మకు 25 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరమ శేఖర్ మృతి ఆయన కుటుంబానికి తీరని లోటని, చిన్న వయసులోనే శేఖర్ అనారోగ్యంతో మృతి చెండడం బాధాకరమని అన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పరమ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు బోడకుంట బిక్షం, కోశాధికారి బూరుగడ్డ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఫయాం, బూర్ణ సతీష్, సభ్యులు కాసబోయిన వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి శ్రావణ్ కుమార్, కోతి చంద్రశేఖర్, మండలోజు సదానందచారి, మొహమ్మద్ ఖలీల్ పాల్గొన్నారు.

# పార్టీలో చేరికలు అంటూ పార్టీ పరువు తీస్తున్న మండల నాయకులు

**- మండలంలో ఉన్న వర్గ విబేధాలు నేడు గ్రామంలోనూ ముదురుతున్న వైనం**

చంద్రుగొండ, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:



అధికార పార్టీ నాయకులు అదే పార్టీ వాళ్లను పార్టీలో చేరుస్తూ ఆ పార్టీ పరువుతో పాటు ఎమ్మెల్యే పరువు తీస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులు తెలపడం మండలంలో దుమారం లేపింది. వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం అధికార పార్టీ నాయకులు ముఖ్య పదవుల్లో ఉన్న వాళ్ల సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో ఉన్న వాళ్లని మళ్లీ అదే పార్టీలో చేర్చినట్లు ఎమ్మెల్యే సమక్షంలో చేర్చడం చూసిన నాయకులు ముక్కున వేలేసుకుంటున్నారు. అందుకు ఉదాహరణగా ఆదివారం చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామం నుంచి రెండు బస్సుల్లో జనాభాను తరలించారు. వారు తెలిపిన లెక్కల ప్రకారమే 250 కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అదే విధంగా టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వసతి గృహంలో ఎమ్మెల్యే సమక్షంలో చేర్చినట్లు సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపుల్లో ఫోటోలు దర్శనమిస్తున్నాయి. గత వారం రోజులు క్రితం రావికంపాడు గ్రామంలో ఎమ్మెల్యే సమక్షంలో 70 కుటుంబాలు మరో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో చేర్చిటన్లు కొన్ని పత్రికల్లో వార్తలు వచ్చినాయి. ఆదివారం మరో 250 కుటుంబాలు అధికార పార్టీలు చేరడం చూస్తే నిన్న మొన్నటి వరకు మండలంలో ఉన్న వర్గ విబేధాలు కాస్త ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో గ్రామస్థాయిలోకి చేరి వర్గ విబేధాలతో ఒకరిపై ఒకరు పోటీగా ఇతర పార్టీల నుంచి అధికార పార్టీలకు చేర్చి మెప్పు పొందే ప్రయత్నంలో అదే పార్టీ వాళ్లను మళ్లీ అదే పార్టీ కండవాలు కప్పి పార్టీ పరువుతో పాటు ఎమ్మెల్యే పరువును కూడాతీస్తున్నారని మండల టీఆర్ఎస్ నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే కూడా మండలంలో ఏం జరుగుతుంది. దృష్టి సారించకపోతే ఇలాంటి పరిమాణాలే మరెన్నో ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ పాఈర్ట నాయకులు పలువురు హెచ్చరించడం గమనార్హం. మరికొందరు టీఆర్ఎస్ నాయకులు అయితే అసలు రెండు బస్సుల్లో 250 కుటుంబాలు ఎలా రవాణా చేశారంటూ సెటైర్లు వేస్తున్నారు. వాస్తవానికి ఒక్కో బస్తీ 50 మంది వెళ్లిన రెండు బస్సుల్లో మహా అంటే వందమంది చేసేది సారదైతే చెప్పేది ఇంకేదో అన్నట్లుగా మండల అధికార పార్టీ నాయకుల పరిస్థితి ఉంది. ఇదంతా చూస్తే రాబోయే దళిత బందువుల దండుకొని అందుకే దళితబందు ఇప్పిస్తామంటూ గ్రామంలోని కొందరు అమాయక దళితులను ప్రలోభాలకు గురిచేసి తరలించినట్లు దళితులు తెలపడం విశేషం.

# బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా అంతటి

**- తరతరాలుగా పార్టీ కోసం పనిచేసిన కుటుంబ యువనాయకుడు రామకృష్ణ గుర్తించిన రాష్ట్ర నాయకులు**

**- ప్రాణత్యాగానికైనరా సిద్ధం**

**- పార్టీని వదిలేది లేదన్న రామకృష్ణ**

చంద్రుగొండ, అక్టోబర్23 - ప్రభాతవార్త:






చంద్రుగొండ మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన యువ నాయకుడు అంతటి రామకృష్ణను ఆ పార్టీ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తుమ్మరాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలం క్యాంపు కార్యాలయంలో రామకృష్ణకు నియామక పత్రాన్ని ఆ పార్టీ నాయకుల సమక్షంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అందజేశారు. రాహుల్‌గాంధీ జూడో యాత్ర తెలంగాణలో ఆదివారం మొదలైన సందర్భంగా చంద్రుగొండ కాంగ్రెస్ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొదుమూరి దయాకర్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రామకృష్ణకు కండువా కప్పి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం రామకృష్ణ కుటుంబం పూర్వం నుంచి తరతరాలుగా తాతల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ సిదంతాలు పాటిస్తూ పార్టీలో ఉంటున్న యువ నాయకుడిని పార్టీ నాయకులు గుర్తించి రామకబ్రుష్ణకు బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు. ఒక్కమాట చెప్పాలంటే మండలంలో అందరూ పార్టీ నాయకులు గుర్తించి రామకృష్ణకు బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఒక్కమాట చెప్పాలంటే మండలంలో అందరూ పార్టీ మారిన పార్టీ సిద్ధాంతాలకు లోబడి పార్టీలోనే ఉంటూ పార్టీ మారని నాయకుల్లో యువ నాయకుడుగా ఉనన రామకృష్ణ ఒకడు అని చెప్పొచ్చు. ఒకానక దశలో నాలాంటి వారు కూడా పార్టీ మారినా రామకృష్ణ మాత్రం వారి నాన్న గారి ఆశయాలకు అనుగుణంగానే పార్టీలోనే ఉన్నాడు అలాంటి యువ నాయకుడుకు బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించడం అది తెలంగాణలో జూడో యాత్ర మొదలైన రోజున ప్రకటించడం అదృష్టంగా భావించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలో వస్తుందన్న అనడానికి ఇదే ఉదాహరణ అన్నారు. యువతకు అందరూ కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. ఖచ్చితంగా ఈసారి కాంగ్రెస్ పార్టీ జెండా మండల కేంద్రంలో ఎగరవేసి ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ మండల కంచుకోటగా ఉన్న మాట నిలబెడతామన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పరిపాలన ఉంటుందన్నారు. మండలంలో అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలు అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ పేదల పేరు చెప్పి వారి నాయకులకే ఇచ్చుకుంటుందన్నారు. అందుకు ఉదాహరణ మండలంలోని దళితబందు ఇచ్చిన లబ్దిదారుల నుంచి లక్షల్లో టీఆర్ఎస్ నాయకులు వసూలు చేసినట్లు తెలుస్తుందన్నారు. మరికొన్ని చోట్ల అయితే నాయకులే బినామీ పేర్ల మీద తీసుకున్నారని అన్నారు. అందులో భాగంగానే ఆదివారం అశ్వారావుపేటలో ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఔస్ పార్టీలో చేరి చేరికలు చేసినట్లు మండల నాయకులు కొందరు బస్సుల్లో అదే పార్టీ వాళ్లను తరలించి పాఈర్టలో చేర్చినట్లు చూపి రెండో విడత దళితబందులో దండుకునేందుకు అధికార పార్టీ నాయకులు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.

**- పార్టీని నమ్ముకొని ఉన్నందుకు గుర్తింపు వచ్చింది : అంతటి రామకృష్ణ**

కాంగ్రెస్ పార్టీని మా కుటుంబం తరతరాల నుంచి నమ్ముకొని ఉన్నారు. అదే కుటుంబంలో పుట్టిన నేను 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఉంటానన్నారు., పార్టీని మండలంలో సీనియర్ నాయకులు అనేవారు ఎందరు మారినా నేను మాత్రం ప్రాణత్యాగానికైనా సిద్ధంగా ఉంటా కానీ పార్టీని మాత్రం వదిలేది లేదన్నారు. నన్ను నమ్మి నాకు కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులకు, మండల నాయకులకు కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులకు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. కార్యకర్తలు అందరూ అందుబాటులో ఉంటూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నావంతు కృషి చేస్తూ పార్టీని మండలంలో ఒకప్పటి కాంగ్రెస్ అంటే చంద్రుగొండ కంచుకోటగా అన్న మాట నిలబెడతానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాఈర్ట నాయకులు కేశబోయిన నరసింహారావు, పద్దం వినోద్, రామారావు, బర్రా సురేష్, వాసం శ్రీను, రాములు, బడుగు శంకర్, శ్రీనివాస్, రుక్మిణి, మనోహర్‌లు పాల్గొన్నారు.

# దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి: ఎమ్మెల్యే

*పాల్వంచ, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*
జిలుగు వెలుగుల రంగుల దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం ఎదురుగా మతాబుల దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆదివారం దుకాణాల సముదాయాన్ని వనమా సందర్శించి కొబ్బరికాయ కొట్టి దుకాణాల విక్రయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దీపావళి పర్వదినాన్ని ప్రజలందరూ తగు జాగ్రత్తలతో అత్యంత ఉత్సాహంగా వేడుకలు జరుపుకోవాలని ప్రజలు



సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌లు పాల్గొన్నారు.




## నేడు ప్రజావాణి రద్దు

*కొత్తగూడెం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*
ఈ నెల 24వ తేదీన సోమవారం నాడు దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం జరగదని డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఎవరూ కలెక్టరేట్‌కు రావొద్దని చెప్పారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*పాల్వంచ, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*
భద్రాచలం శ్రీ సీతారామ పబ్లిక్ స్కూల్‌లో 1990-91 బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాల్వంచలోని శివనగర్ ప్రాంతంలో ఉన్న స్పైసీ ఫంక్షన్ హాల్‌లో సమ్మేళనం నిర్వహించారు. ఫార్మసీ విభాగంలో, సింగరేణి కాలరీల్లో, బీటీపీఎస్‌లో ఉద్యోగులుగా వివిధ వ్యాపార రంగాల్లో స్థిరపడ్డ వారు ఉన్నారు. బీటీపీఎస్‌లో అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్ ఆరీఫ్ ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒక్కసారిగా అందరూ 15 ఏళ్ల వయస్సుకు వెళ్లి తమ జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. శ్రీదేవి, అపర్ణ, వ్యాపార



రంగంలో దుర్గాప్రసాద్, సత్యనారాయణరెడ్డి, సంతోష్‌రెడ్డి, బీటీపీఎస్‌లో జయేందర్, టీడబ్ల్యూఆర్ స్టేషన్ ఘన్‌పూర్‌లో వైస్ ప్రిన్సిపాల్, సింగరేణి జోగారావు, అడ్వకేట్ జానీమియా, శ్రీనివాస్, శేషిరెడ్డిలు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల పంచాయతీ మల్టీపర్పస్ కార్మికుల కమిటీ ఏర్పాటు

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



మండలంలోని పాండురంగాపురం పంచాయతీ రైతుభవనంలో పాల్వంచ మండల గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ కార్మికుల కమిటీ ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా రెడ్డిమళ్ల బిక్షంను ఎన్నుకున్నారు. ఆయనతో పాటు గౌరవ అధ్యక్షుడిగా నీరుడు లెనీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ లింబా నాయక్, ఉపాధ్యక్షుడుగా నల్లముతుల పూర్ణచందర్‌రావు, కోశాదికారిగా కల్తీ రామకృష్ణ, ప్రచార కార్యదర్శిగా ఇట్లబోయిన శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా ఆడెపు సురేష్, ఇస్లావత్ రాజు, అల్లూరి వెంకటేశ్వరరావు, వంకా సురేష్, బానోత్ వినోద్, బానోత్ తులసీరాంలను ఎన్నుకున్నారు.

# భారత్‌జోడో యాత్రలో పాల్గొన్న ఎడవల్లి

*పాల్వంచ, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*
దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలోకి ప్రవేశించిన సందర్భంగా పాల్వంచ పట్టణంలోని టీపీసీసీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ సంఘీభావ యాత్రను పాల్వంచ బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ వరకు నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం మోడీ నిరంకుశ పాలనలో జరిగే అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజలనుర మోడీ, కాంగ్రెసేతర రాష్ట్ర సీఎంలు వారి ప్రభుత్వాలు ప్రజలను ఎలా నయవంచనకు గురి చేస్తున్నారే విషయాలను తెలియజేస్తూ ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. నూకల రంగారావు, జలీల్, చాంద్‌పాషా, నర్సింహాచారి, లోగాని మురళి, పూనెం అనుదీప్, యమ్మన భాను తేజ, సీనియర్ నాయకులు వీరయ్య చౌదరి, భూక్యా రాములు నాయక్, రాము నాయక్, చంద్రగిరి సత్యనారాయణ, కొండం వెంకన్న, వానపాకుల రాంబాబు, సూరిబాబు, మల్లం వెంకన్న, షఫీ, శ్రీకాంత్, సురేష్, అమీర్, కుమార్, సూర్యకిరణ్‌లు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు పోడుభూమి హక్కుపత్రాలు ఇవ్వాలి

*చుంచుపల్లి, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



గత రెండేళ్ల నుంచి మండలంలోని ప్రశాంత్‌నగర్ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 1/1లోని 5 ఎకరాల విస్తీర్ణంలో గరిమెళ్లపాడు ఆదివాసీలు చేసుకుంటున్న భూ పోరాటం అక్కడ నివాసం ఉంటున్న ఆదివాసీలను ఐకాస కన్వీనర్ వాసం రామకృష్ణదొర పరామర్శించారు. ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు సాధనకై పోరాటం చేస్తున్నప్పటికీ ఆదివాసీలను వెళ్లగొట్టే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందని, ప్రస్తుతం భూ సమస్య రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కోర్టులో విచారణలో ఉందని, త్వరలో ఆదివాసులకు అనుకూలంగా తీర్పు కాబోతుందని స్పష్టం చేశారు. తాటి వెంకటేశ్వర్లు, కుంజా దుర్గ, చీమల ప్రమీల, మాడి సమ్మక్క, మూతి అలివేలు పాల్గొన్నారు.

## రామవరం సీఎస్ఐ చర్చిలో కతజ్ఞతార్పణల పండుగ వేడుకలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్23 - ప్రభాతవార్త:*
పట్టణంలోని రామవరం ఏరియా సీఎస్ఐ పరిశుద్ధ తోమా దేవాలయంలో కృతజ్ఞతార్పణల పండుగ వేడుకను క్రైస్తవ కుటుంబాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గడిచిన ఏడాది కాలంలో ఏసుక్రీస్తు అందించిన మేలలను స్మరించుకుంటూ వారు పండించిన పంటలు, వేతనాలు, వ్యాపారాల ద్వారా వచ్చిన ఆదాయంలో క్రైస్తవ కుటుంబాలు దశమ భాగాన్ని ప్రత్యేక కానుకగా చర్చిలో సమర్పించారు. ఈ సందర్భంగా స్త్రీల మైత్రీ కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, సండే స్కూల్ చిన్నారులు ఆలపించిన పలు గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లు ఆకట్టుకున్నాయి. పిల్లలకు, యువకులకు, మహిళలకు నిర్వహించిన బైబిల్ క్విజ్ పోటీలు, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఖమ్మం ఇందిరానగర్ సీఎస్ఐ పాస్ట్రేట్ చైర్మన్ దినకర్ క్రీస్తు సందేశాన్ని అందించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్రేట్ చైర్మన్ అశోక్ చిట్టిబాబు, పాస్టర్ సెక్రటరీ పద్మారావు, ట్రెజరర్ డీజే ప్రవీణ్‌కుమార్, చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## 13 కేజీల గంజాయి పట్టివేత

*పాల్వంచ, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*
ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి కర్ణాటకకు అక్రమంగా ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా పాల్వంచ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గురునాథ్ రాథోడ్ వివరాలు వెల్లడించారు. మల్కాన్‌గిరికి చెందిన నరత్తం రాం, హరిచంద్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై మల్కాన్‌గిరి నుంచి కర్ణాటకకు 13 కేజీల గంజాయిని తరలిస్తుండగా పాల్వంచ మండల పరిధిలోని కేపీ జగన్నాథపురం వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. నింధితుల వద్ద నుంచి బైక్, 13 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సామియల్ జాన్, ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్, ఎస్సై ముబషీర్ అహ్మద్, ఎంఎ కరీం, సుధీర్, హరీష్, వెంకటేశ్వర్లు, హనుమంతరావులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు , పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ వినీత్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతీ ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల ప్రజలకు దంతెలబోర ఎస్సీ కాలనీ సర్పంచ్, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని, దివ్వె వెలుగుల దీపావళి వారి జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలని కోరారు.

# బ్రహ్మసూత్ర శివలింగాల ప్రతిష్టకు సన్నాహాలు

**-1008 శివలింగాల ప్రతిష్టకు చిన్న అరుణాచలంలో ఏర్పాట్లు**

**-అరుణగిరి ప్రదర్శన మార్గంలో ప్రతిష్టకు ఏర్పాట్లు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం సహస్త్ర లింగం, చిన్నఅరుణాచలం క్షేత్రంలో 1008 బ్రహ్మసూత్ర శివలింగాల ప్రతిష్టకు 1008 (సహస్త్ర), బ్రహ్మసూత్ర శివలింగాల ప్రతిష్టకు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారతదేశంలో వెలుగొందుతున్న 1008 శివాలయాలకు ప్రతీకగా 1008 బ్రహ్మసూత్ర లింగాలను ప్రతిష్ట చేయడం జరుగుతుందని, అలాగే అరుణాచలంలో అరుణచల స్వామి, అరుణగిరి రూపంలో సహస్త్ర శీర్షాలు, సహస్త్ర భుజాలతో వెలుగొందుతున్న సందర్భంగా అందుకు అనుగుణంగా చిన్నఅరుణాచలంలో సహస్త్ర లింగాల ప్రతిష్టకు సన్నాహాలు చేస్తున్నట్లు శివనాగస్వామి తెలిపారు. అతితక్కువ ఖర్చుతో బ్రహ్మసూత్ర లింగం ప్రతిష్ట చేసే అవకాశం



భక్తులకు కలుగుతుందని, ఒకే ముహూర్తంలో 1008 బ్రహ్మసూత్ర లింగాలను భక్తులతో ప్రతిష్ట చేయించుటకు మంచి అవకాశం కలుగుతుందని, ఒక శివలింగ ప్రతిష్టకు రూ.6116లు ఖర్చు అవుతుందని భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు చిన్నఅరుణాచల క్షేత్రం, నర్సాపురంలోని క్షేత్రాన్ని సంప్రదించాలని 8247259616 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న అరుణాచలం





క్షేత్రంలో నూతనంగా ఏర్పడుతున్న అరుణగిరి ప్రదర్శన మార్గంలో ఈ 1008 బ్రహ్మసూత్ర లింగాల ప్రతిష్టను చేయాలని చిన్నఅరుణాచల క్షేత్రం సంకల్పించిందని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివనాగస్వామి తెలిపారు. ప్రతి జీవి ఒక శివలింగం ప్రతిష్ట చేయగలిగితే వారి జీవతం ధన్యమవుతుందని, వారికి ఇది గొప్ప అవకాశంగా ఉంటుందని ఆయన వ్యవస్థాపకుడు శివనాగస్వామి తెలిపారు.

# బొగ్గులారీలు సరైన మార్గంలో నిర్దేశ స్థానానికి చేరేలా చర్యలు

**- లక్ష్యాలను అధిగమించి బొగ్గు సరఫరా చేయాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఫైనాన్స్, పీ అండ్‌పీ) ఎన్.బలరామ్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్23:**

గనుల వద్ద లోడైన బొగ్గులారీలు సరైనమార్గంలో నిర్దేశిత స్థానానికి చేరేలా తగుచర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనఉందని, 2022-23 సంవత్సరానికి నిర్ధేశించిన 116టన్నుల బొగ్గుఉత్పత్తిని రక్షణతో ఉత్పత్తి చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఫైనాన్స్, పీఅండ్‌పీ) ఎన్.బలరామ్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఆయన ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డితో కలిసి పీకేఓసీ-2 గనిని



సందర్శించి వ్యూపాయింట్ ద్వారా క్వారీలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గుకు ఉన్న డిమాండ్ దృష్ట్యా లక్ష్యాలను అధిగమించి బొగ్గు సరఫరాచేయాల్సి ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో ఉత్పత్తిచేసిన బొగ్గు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ప్రాజెక్టు ఇంజినీర్ వీరభద్రుడు, మేనేజర్ రాంబాబు, సర్వే అధికారి సీహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న చెక్కాచిన్న వెంకన్న కుమారుడు చెక్కా శ్రీకాంత్‌కు ఇటీవల కాలంలో, బూర్గంపహాడ్ మండలంలోని ముసలిమడుగు వద్ద ద్విచక్ర వాహనం మీద నుండి ప్రమాదవశాత్తు పడటంతో తలకు తీవ్రమైన గాయాలు అయ్యి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బూర్గంపహాడ్ మండలం, నాగినేనిప్రోలు



రెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1985-86 పదవ తరగతి బ్యాచ్‌కి సంబంధించిన, మిత్ర బృందం చెక్కా శ్రీకాంత్ పరిస్థితి తెలుచుకొని చలించిపోయి, తమ వంతు సహాయంగా రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. అతి తొందరలోనే శ్రీకాంత్ కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి రావాలని కోరుకున్నారు. సహాయ దాతలు, బాదం రామలింగ రెడ్డి, ముత్యాల రామకృష్ణ, ఎస్‌కే.వహీద్, షఫీ, మారం సుబ్బారెడ్డి, నరేంద్ర చారి, వీరాంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌వి రెడ్డి, బి.వెంకటేశ్వరరెడ్డి, దౌపాటి వెంకయ్య చౌదరి సహాయం చేయగా, ఈ కార్యక్రమంలో రెడ్డి పాలెం యువతా, గ్రామస్థుతుల పాల్గొన్నారు.



## నెరవేరిన ఎమ్మెల్యే ఆకాంక్ష

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందులోని హరిప్రియ ఫౌండేషన్‌లో శిక్షణ పొందిన కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల ఫలితాలు వంద మందిలో 74 మంది అర్హత సాధించారు. దీనితో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్‌ల ఆకాంక్ష నెరవేరింది. మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం నుంచి పోటీ పరీక్షలకు మెరుగైన నాణ్యత విద్యను పొందడానికి ఎన్నో మైళ్ల దూరం వెళ్లి రూ.వేలు ఖర్చు చేసి శిక్షణ తీసుకోలేని నిరుపేద కుటుంబాల విద్యార్తులను దృష్టిలో పెట్టుకొని సొంత ఖర్చులతో పట్టణంలోని ప్రజాభవన్‌లో హరిప్రియ ఫౌండేషన్ ద్వారా రెండు రాష్ట్రాల నుంచి మెరుగైన నిష్ణాతులైన సీనియర్ అధ్యాపక బృందాన్ని నియమించి ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన వసతి కల్పించి స్వయంగా పర్యవేక్షించి 3 నెలల పాటు శిక్షణ అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీస్ శాఖలో కానిస్టేబుల్ విభాగంలో 22 మంది బాలకలు, 39 మంది బాలురు, ఎస్ఐ విభాగంలో 13 మంది బాలురు, 10 మంది బాలికలు మొత్తం 74 మంది అర్హత సాధించారు. హరిప్రియ ఫౌండేషన్ నుంచి 100 మంది పోటీ పరీక్షలకు హాజరవ్వగా 74 మంది అర్హత సాధించడం హరిప్రియ ఫౌండేషన్‌కు దక్కింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత సాధించిన వారందరినీ అభినందించారు. హరిప్రియ ఫౌండేషన్ ద్వారా మొట్టమొదటిసారిగా ఉచిత విద్య వసతి కల్పించి సమర్థులైన అధ్యాపక బృందంచే శిక్షణ అందించి మట్టిలో మాణిక్యాలను చేసిన ఘనత తమ ఫౌండేషన్‌కు దక్కిందన్నారు. తమ ప్రయత్నం వృదా కాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని కానిస్టేబుల్, ఎస్సై విభాగాల్లో అర్హత సాధించిన అభ్యర్థులను అభినందించారు.

## డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యని విమర్శించే అర్హత ఎవరికీ లేదు

**-మండల కాంగ్రెస్ పార్టీ**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ మాట్లాడుతూ.. డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్యని విమర్శించే అర్హత ఎవరికీ లేదు అని జిల్లాలోని మండలఅధ్యక్ష పదవులు ఇచ్చేది ఆయననే అని, పార్టీ ప్రతిష్టని దిగజార్చే విధంగా నడుచుకుంటే ఆ పదవులు తీసేది కూడా ఆయనే అని అన్నారు. జిల్లాలో చేతి గుర్తు మీద గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌కి అమ్ముడు పోయిన కూడా ఎటువంటి ప్రలోభాలకి లొంగకుండా నిస్వార్థంగా జిల్లా ప్రజలకు నేనున్నానంటూ ధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీకి జీవం పోశారని, అటువంటి నాయకుడిని విమర్శించే స్థాయి మీదా ... అని ప్రశ్నించారు. ఇకపై ఆయన్ని ఏమన్నా అంటే ఊరుకునేది లేదు ఎంత దూరమైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నాం ఖబర్దార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపహాడ్ మండల మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మైపా మణి, కువ్వారపు వెంకటేష్, మండల మహిళా నాయకురాలు ఆవుల వెంకట రమణమ్మ పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో రాజకీయంగా పోటీ చేస్తాం

**స్వార్థ ప్రయోజనాల కోసం దృష్ట శక్తుల్ని నమ్మవద్దు**
**-సంఘాన్ని చీల్చాలని ప్రయత్నిస్తే బుద్ధి చెబుతాం**
**-అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలి**
**-జిల్లా విస్తృతస్థాయి సదస్సులో హాజరైన వక్తలు**
**-మాజీ మంత్రి కృష్ణయాదవ్ పిలుపు**



**స్తంభాద్రి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో యాదవుల సత్తా చాటాలని, జనాభా ప్రకారం జనాభాను దృష్టిలో పెట్టుకొని రాజకీయంగా పోటీ చేయటానికి అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, యాదవ సంఘం జాతీయ కార్యదర్శి శ్రీ కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ మహాసభ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం 22 శాతం జనాభా ఉన్నారని, రాజకీయంగా ఎందుకు అవకాశం ఇవ్వటంలేదని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావ సమయంలో యాదవులు ముందంజలో ఉండి సాధించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయంగా యాదవులను చిన్నచూపు చూస్తున్నారని, కొంత మంది యాదవుల ఐక్యతను దెబ్బతీయటానికి కుట్రలు పన్నుతూ దుష్ప్రచారం చేస్తూ సంఘాన్ని చీల్చుటానికి ప్రయత్నించటాన్ని హెచ్చరించారు. గిరిజన,దళితులకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం యాదవులకు కూడా యాదవబంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 559,1016 ప్రకారం గొర్రెల మేత కోసం చెరువు లోతట్టు ప్రాంతాల శిఖం భూములు కేటాయించాలని కోరారు. వివిధ పార్టీల్లో రాజకీయంగా పదవులు పొందినవారు సంఘాన్ని అడ్డంపెట్టుకొని బలోపేతం చేయాలి తప్ప ఐక్యతను భంగపరచవద్దని హితవు పలికారు. వంద ఏండ్ల క్రితమే జాతీయస్థాయిలో యాదవ సంఘాన్ని ఏర్పాటు చేసిన మహానుభావుల త్యాగాల ఫలితమే దివంగత ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్, మాజీ ముఖ్యమంత్రి లాలుప్రసాద్‌యాదవ్, బిందెశ్వరప్రసాద్ మండల్ యాదవ్, కృపాల్ సింగ్ యాదవ్‌ల వలనే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మంచి పేరు ప్రతిష్టలు లభించాయన్నారు. ఈ సంఘం కింద ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, రాష్ట్రాల్లో మంత్రులై దేశ రాజకీయాలను శాశించే స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. జాతీయ యాదవ మహాసభ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో కొంత మంది వ్యక్తులు సొంత ఎజెండాను అజెండాగా చేసుకుని యాదవులను చీల్చాలని ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి వ్యక్తులను యాదవ మహాసభ ఎప్పటికి చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. రాజకీయంగా కొంత ప్రగతి సాధించుకున్నామని, ఇంకా సాధించాల్సింది ఉందని కురమ యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ జరగాలని కోరారు. 50 ఏండ్లు నిండిన యాదవులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేసి ఎల్ఎన్ఎం స్కీంను బ్యాంక్ గ్యారెంటీ లేకుండా రుణాలు మంజూరు చేసి గొర్రెలకు షెడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా గొర్రెల మార్కెట్ యార్డు అభివృద్ధికి తక్షణమే చేపట్టాలని మహాసభ ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని ఆమోదించింది. తొలుత అఖిల భారత యాదవ మహాసభ నిర్వాహకులు, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వేలాది మంది హాజరైన యాదవ కుటుంబ సభ్యులు గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను నెరవేర్చి గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను మహాసభ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలలో పదవులు పొందిన యాదవ ప్రముఖులను సన్మానించి మెమోంటోలు బహుకరించారు. ఈ సదస్సులో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, మచ్చా శ్రీనివాసరావు యాదవ్, కురమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న మల్లేష్, జిల్లా కార్యదర్శి సింగాల భిక్షం యాదవ్, జిల్లా బీఎస్పీ అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు యాదవ్, ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా టెలికాం బోర్డు అడ్వజరై సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉస్మానియా జెఏసీ అధ్యక్షులు గంగదేవుల లోకేష్ యాదవ్, కొత్తగూడెం నియోజకవర్గ పిసిసి డెలిగేట్ నాగ సీతారామ యాదవ్, ఎల్ఐసి సిడబ్ల్యూఏ సౌత్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ లోడిగ వెంకన్న యాదవ్, దిశా కమిటీ మెంబర్ చింతలచెరువు లక్ష్మి యాదవ్, ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చ కాయల వీరభద్రం యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కనకబండి విజయలక్ష్మి మాట్లాడారు.






## ఖమ్మం టౌన్






## కమనీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

### ఖమ్మంలో ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్

**ఖమ్మం (విద్యావిబాగం), అక్టోబర్ 23, ప్రభాతవార్త ః** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆద్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం నవంబర్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ స్కూల్‌లో చేరదల్చుకున్న వారు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చదువుకి వయస్సుతో నిమిత్తం లేదని వెల్లడించారు.

## పార్టీ నిర్మాణానికి పాటుదాం

**రఘునాథపాలెం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**




పుటానితండా గ్రామ పంచాయతీలో పార్టీ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాడుపడదామని మండల సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. గుగులోత్ శ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. తండాలో సిపిఎం పార్టీ గద్దె నిర్మాణం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను చర్చించి తీర్మానించారు. డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మంలో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం 3వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు భూక్యా కృష్ణ,బానోత్ నాగేశ్వరరావు, ఆకారపు సునిత, భూక్యా సక్కుబాయి, శ్రీను, బానోత్ సక్రునాయక్, శంకర్, సోనా తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు దుస్తుల పంపిణీ

**స్తంభాద్రి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** మాతృభూమి సేవా సొసైటీ వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చర్చి కాంపౌండ్ సమీపంలో నివసిస్తున్న నిరుపేదలకు దుస్తులను పంపిణీ చేశారు. బాటసారుల వెంట ఉన్నటువంటి వారిని గుర్తించి అల్పాహారాన్ని సుమారు 100 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సొసైటీ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్, వాసవి మహిళా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు జ్యోతిరెడ్డి, పుష్ప, నవ్య, రమ, సన, ఇందిర తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## గురుకుల పూర్వ విద్యార్థుల ఔదార్యం



**-బాల్య మిత్రుడు వైద్యానికి చేయూత**

**వైద్య విభాగం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:** గురుకుల పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రుడికి వైద్య ఖర్చుల నిమిత్తం చేయూతనందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. 2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన సాంబశివరావుకు ఆర్థికంగా వైద్య ఖర్చుల కోసం తన పరిస్థితులను తెలుసుకున్న పూర్వ విద్యార్థులు స్పందించారు. సాంబశివరావు అనే విద్యార్థికి పూర్వ విద్యార్థుల సంఘం కోర్ కమిటీ సభ్యుడు గుడిపూడి కృష్ణయ్య తోటి విద్యార్థికి మేజర్ యాక్సిడెంట్‌కు గురై హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ఏన్కూర్‌లోని పూర్వపు ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయం (ప్రస్తుత తెలంగాణ గురుకుల విద్యాలయంలో) చదువుకున్నటువంటి ఈ బృందం సదరు విద్యార్థికి వైద్య ఖర్చుల కోసం రూ. 50వేలు అందజేశారు. బాధితుడు సాంబశిరావు తల్లి సమక్షంలో బాల్యమిత్రులందరూ కలిసి ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి సందీప్‌కుమార్, జి.సుధాకర్, ఎం. పుల్లన్న, జి.శివశంకర్, జి. గురవయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**- జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వవిప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్23:*



దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలను ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి పండుగ జరుపుకోవడం సాంప్రదాయ మన్నారు. సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండుగ విశిష్టత అన్నారు. ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సీఎం కేసీఆర్ దిశా నిర్దేశంతో రాష్ట్రమంత్రి, టీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*పినపాక ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఎలిచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొప్పుల సంపత్(28) శనివారం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎలిచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొప్పుల సంపత్ శనివారం పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయాన్ని స్థానికులు, కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వెంటనే 108 వాహనంపై భద్రాచలంలోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తుండగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం వరంగల్ తీసుకెళ్తున్న క్రమంలో ఆదివారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంపత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మండలానికి చెందిన పలువురు ప్రముఖులు మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన వినోద్‌కుమార్

*భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బానోత్ వినోద్‌కుమార్ రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో గోల్డ్‌మెడల్ సాధించినట్లు అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పొక్కూరి చిన్న రాజయ్య, పూతల సమ్మయ్య తెలిపారు. 8వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు హన్మకొండలోని జవహర్‌లాల్ స్టేడియంలో నిర్వహిస్తుండగా భూపాలపల్లికి చెందిన బానోత్ వినోద్‌కుమార్ అండర్ 18 బాలుర విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో 2.02 సెకండ్లలో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారితో పాటు టీం కోచ్ నవ్య, టీం మేనేజర్ ఐశ్వర్య సీనియర్ క్రీడాకారుడు విజయ్ అభినందించారు.

## పాలాభిషేకం చేసిన విద్యార్థులు

*భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ కొరకు ఉచిత శిక్షణ తీసుకున్న విద్యార్థులు 65 శాతం క్వాలిఫై కాగా ఆదివారం సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణతో పాటు భోజన వసతి కల్పించి నిష్ణాతులైన వారితో తరగతులు నిర్వహించారు. దీంతో పరీక్షలకు హాజరైన వారిలో 65 శాతం మంది క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు గమల్ల ప్రేమ్‌సాగర్, జయంత్, దేవేందర్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

## దళితులకు న్యాయం జరిగేది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే

**-పార్టీ బలోపేతానికి**

**ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**-కాంగ్రెస్ పార్టీ మండల**

**అధ్యక్షుడు పేరినాకి నవీన్**

*మణుగూరు రూరల్,అక్టోబర్ 23 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీతోనే దళితులకు మేలు చేకూరుతుందని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరినాకి నవీన్ అన్నారు. ఆదివారం మణుగూరు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి సభ్యులు,నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్ అధ్యక్షతన నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా గ్రామ,గ్రామాలలో పార్టీని బలోపేతం చేస్తానని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోనే మణుగూరు మండలం అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టిపిసిసి ఉపాధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య,సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులు మల్లుభట్టి విక్రమార్క,టిపిసిసి అధ్యక్షులు ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చందా సంతోష్‌కుమార్ నూతన అధ్యక్షులు నవీన్‌కు పూలమాల వేసి నియోజకవర్గ నాయకుల సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి ,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, సాంబశివరావు,కాటబోయిన నాగేశ్వరరావు, రామనాథం,చల్లా వెంకటనారాయణ, బీ బ్లాక్‌బర్ల నాగమణి, సౌజన్య ,చందా వెంకటరత్నం, మణి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# పగిడేరులో మెగా హెల్త్‌క్యాంప్ విజయవంతం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్23:*



మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో మణుగూరు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా హెల్త్‌క్యాంప్ విజయవంతమైంది. ఈ హెల్త్‌క్యాంపులో 400మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మణుగూరు ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి దండా రాధాకృష్ణ, శ్రావణి మెడికల్ డిస్ట్రిబ్యూటర్, హోల్‌సేల్ కన్వీనర్ ఢిల్లీ వెంకటేశ్వరరావులు మెగా హెల్త్‌క్యాంపును ప్రారంభించారు. మణుగూరుకు చెందిన వైద్యులు డాక్టర్ జయశ్రీ, డాక్టర్ కేవీ.మధుసూదన్‌రావు, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ బి.రామకృష్ణ, డాక్టర్ రాఘవేంద్రరావు, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శ్రీనివాసులు హెల్త్‌క్యాంపులో గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పగిడేరు సర్పంచ్ తాటి సావిత్రి ఆధ్వర్యంలో టెంట్, బల్లలు, కుర్చీలతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించినట్లు హెల్త్‌క్యాంప్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల వెంకటేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, సంకా రాధాశ్యామ్‌గుప్తా, బొగ్గవరపు సత్యనారాయణ, ఎల్లారెడ్డి, చెన్నకేశవులు, భిక్షపతి, వెంకటేశ్వర్లు, శ్రావణ్, సురేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో పిజిసిఆర్టి మెరిట్ లిస్ట్ ప్రదర్శన

**అభ్యంతరాలు ఈనెల**

**29లోపు స్వీకరణ**

**స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి**

*కరకగూడెం,ప్రభాతవార్త:*




కరకగూడెం మండలంలోని బట్టుపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిజిసిఆర్టి తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్ ,కామర్స్. సివిక్స్,నర్సింగ్ సబ్జక్టుల్లో గెస్ట్ ఫ్యాకల్టి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ లిస్టును స్కూల్ ప్రాంగణంలో ప్రదర్శించారు. పిజిసి ఆర్టి తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్,కమర్స్,సివిక్స్,నర్సింగ్ మెరిట్ లిస్ట్ పై ఏవైన అభ్యంతరాలు ఉంటే 29.10.22 సాయంత్రం 5 గంటల లోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను వ్రాత పూర్వకంగా స్పెషల్ ఆఫీసర్‌కు అందజేయాలని కేజీబీవీ కరకగూడెం స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మెరిట్ లిస్టు మండల అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణలో జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు 29.10.22 సాయంత్రం 6 గంటల కల్లా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అభ్యంతరాలను సమర్పిస్తామని ఆమె తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఆదివారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దామెరకుంటకు చెందిన మొగిలి ఆశాలు రూ.35,500, శంకరాంపల్లికి చెందిన దాసెట్టి తిరుపతి రూ.26,500, దేవరాంపల్లికి చెందిన గంధం భీమయ్య రూ.12,500, కొత్తపల్లికి చెందిన బొల్లి దుర్గయ్య రూ.15,000, ధన్వాడకు చెందిన నిమ్మల రమేష్ రూ.40,000, వర్కిపల్లెకు చెందిన జిమిడి రమేష్ రూ.9,000, ఇప్పలపల్లికి చెందిన ఆత్మకూరి ఒదమ్మ రూ.6,000, గంగారంకు చెందిన పోటు సుజాత రూ.13,500, మేడిపల్లికి చెందిన చింతల వినోద రూ.12,000 మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్లు ఎంపిపి సమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపితో పాటు కాటారం, ధన్వాడ ఎంపిటీసీలు జాడీ మహేశ్వరి-రమేష్, బోడ మమత-నరేష్, శంకరాంపల్లి అంగజాల అశోక్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ధన్వాడ మాజీ ఎంపిటీసీ కుమ్మరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# బాంబుల ధరలకు రెక్కలు

**-ధరల నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారం విక్రయం**

**-పట్టించుకునే అధికారులు లేరు..అడిగే నాధుడు కరువు**

**-సామాన్యులపై అధిక భారం**



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: దీపావళి పర్వదినం అంటేనే బాంబుల సందడి..అలాంటి బాంబుల దుఖాణాల్లో బాంబుల రూపంలో సామాన్యుల రూపంలో అధిక ధరలకు బాంబులను విక్రయిస్తూ దోపిడికి పాల్పడుతున్నారు. బాంబుల విక్రయ దుఖాణాలు అన్నీ ఒకే వద్ద ఏర్పాటు చేసినప్పటికీ కొందరు విక్రయించిన ధరకంటే రూ.20శాతం తక్కువ ధరకు ఇస్తామంటూ ప్రకటించడం కొంతమంది తమకు నిచ్చిన వరికి తక్కువ ధరలకు విక్రయిస్తుండటంతో సాధారాణ, మధ్యతరగతి ప్రజలు నిలువుదొపిడికి గురవుతున్నారని చెప్పొచ్చు. ఇల్లెందు పట్టణంలో పట్టణ ప్రజలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వందలాదిగా ప్రజలు వచ్చి బాణా సంచాను కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ బారం మొత్తం అమాయక పేదలపై మోపుతూ ప్రతి యోటా బాంబుల దుఖానాలు ఏర్పాటు చేసే వారు సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేవు. వాస్తవానికి విక్రయదారులు కొనుగోలుదారులకు విక్రయించే బాణాసంచా రేట్లను ఎందుక చాట్లపై ఏర్పాటు చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎవరికి ఇష్టానుసారుంగా వారు బాంబుల విక్రయాలు కొనసాగిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదు బాంబుల విక్రయాల సమయంలో కొందరు ఇష్టానుసారంగా వివిధ శాఖల అధికారులు డబ్బులు దండుకుం దుంటంతో తమను ఎవ్వరు ఏమీ చేయరంటూ విియదారులు యదేచ్ఛగా బాంబాల విక్రయాలు కొనసాగిస్తుండటం గమనార్హం.

# ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు :ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రేయోభిలాషులకు, స్నేహితులకు, ప్రజాప్రతినిధులకు, టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అధికారులకు, అనధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబానికి ఆ మహాలక్ష్మి దేవి కటాక్షం లభించాలని ఆశించారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కోసం కౌన్సిలింగ్

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి ఉద్యోగులకు బి-టైప్ క్వార్టర్ల కేటాయింపుకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జీఎం ఎం.షాలేమురాజు ఆదేశంతో కౌన్సిలింగ్‌లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఇద్దరు ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ హాజరైన ఇద్దరికీ క్వార్టర్ ఎలాట్‌మెంట్ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. క్వార్టర్ ఎలాట్‌మెంట్ కమిటీ పూర్తి పారదర్శకంగా ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్నలు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డిపల్లిలో ఆయుర్వేద వైద్య శిబిరం




భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను ఆదివారం నిర్వహించారు. ఆర్‌డిడి రవినాయక్, కమీషనర్ ప్రశాంతి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాఖ ఆయుష్ విభాగం ఆద్వర్యంలో ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతి ఉత్సవాలలో భాగంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ ఒద్దుల విజయఅశోక్‌రెడ్డి, జిల్లా నోడల్ అధికారి కొప్పుల తనూజారాణి, సదానందం, గీత, రాజు, జగదీష్, మదు మిత, సుమలత, సునిత, సుమన్, జార్జిరెడ్డి, ఓదెలు, రాజేష్, ఆశావర్కర్లు జన్నే జమున, వసంతలు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

**-మేయర్ గుండు సుధారాణి**



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజలందరికీ నగర మేయర్ గుండు సుధారాణి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయకేతనంగా, అవనికంతా ఆనంద విజయోత్సాహంగా అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞాన దీపాలను వెలిగించే తేజోత్సవంగా జరుపుకునే పండగ దీపావళి అని, ఈ దీపావళి ప్రజల జీవితాల్లో మరింత సుఖ, సంతోషాలను వెదజల్లి వెలుగుల ఇవ్వాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుండడంతో ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని, అందరి ముఖాల్లో సంతోషం వెల్లివిరుస్తోందని మేయర్ అన్నారు. ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని మేయర్ సూచించారు.

# ఘణంగా కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు

**-రక్తదానం చేసిన కొండా అభిమానులు**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం పేద ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడిగా, తనను నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు. ఆదివారం ఆయన జన్మదినం సందర్భంగా పోచమ్మమైదాన్ జంక్షన్‌లో కొండా దంపతుల వీరాభిమాని సయ్యద్ వసీం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన ఆధ్వర్యంలో జన్మదినవేడుకలు కొండా అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సయ్యద్ వసీం కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకల్లో భాగంగా తెలంగాణ బ్లడ్ బ్యాంక్‌లో కొండా వీరాభిమానులు అయిన సయ్యద్ వసీం, ఎండీ నదీమ్, ఎస్సీ సెల్ రాష్ట్ర అద్యక్షులు శివకుమార్, తదితరులు రక్తదానం చేసిన అనంతరం రాంనగర్‌లోని కొండా దంపతుల నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు, పీసీసీ మెంబర్ నల్గొండ రమేష్, శివకుమార్, చిప్ప వెంకటేశ్వర్లు, నాయకులు, ఫరాజ్, యాకూబ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ పేరుతో మనోస్థైర్యాన్ని దెబ్బతీయొద్దు

**- టీఎస్ ఏటీఎఫ్ డిమాండ్**



ఇల్లెందు, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ పేరుతో ఉపాధ్యాయులను భయబ్రాంతులకు గురిచేయకుండా సరైన సూచనలు, సలహాలు ఇచ్చి ఉపాధ్యాయుల్లో మనోస్థైర్యాన్ని నింపే విధంగా విద్యాశాఖ అధికారులు నడుచుకోవాలని టీఎస్ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవిలు డిమాండ్ చేశారు. ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ దేవస్థానం పరిధిలో ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమావేశం జరిగింది. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పీఆర్‌సీ 2020 ప్రకారం ఎస్‌సీపీ, ఏహెచ్‌ఆర్‌లు నూతన రేషియో ప్రకారం ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల సంఖ్యానుగుణంగా, ఏకోపాధ్యాయ పాఠశాలలో నూతన విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పాయం ఆనందరావు, ప్రధాన కార్యదర్శి చాపల రమేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి వాసం నాగేశ్వరరావు, ఉండం నాగేంద్రరావు, కొడెం కృష్ణ, అరెం రవికుమార్, కుంజ రవికుమార్, పూనెం కమలాకర్, తోలెం ఈశ్వర్, మానుకోట అధ్యక్షులు సిద్దబోయిన బిక్షమయ్య, ఈసాల రాంబాబు, కుంజ లక్ష్మినారాయణ, ఈసం శ్రీనివాస్, పి.నాగేశ్వరరావు, కల్తి భాస్కర్‌రావు, గీతపల్లి కృష్ణ, గొగ్గెల నాగేశ్వరరావు, కల్తి రామకృష్ణ, మోకాళ్ల కృష్ణార్జున్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**- అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*

రైతు ఎండనక, వాననక లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పూనం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటలు అందులో ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి, ఇతర ఆహార వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వం హెచ్చరించారు. భారీ వర్షాలు, అల్ప పీడనంతో కురుస్తున్న వర్షాల కారణంగా పంటన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రభుత్వం



అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని, రైతు, ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్కూరి జగ్గన్న, ముంజంపల్లి వీరన్న, ఉమ్మగాని సత్యం, ఆవుల కట్టయ్య, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వచ్చే నెల 8,9 తేదీలలో జరిగే బిల్డింగ్ వర్కర్స్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగూరి రాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి రాజీ లేని పోరాటాలు సిఐటియు చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను



రద్దు చేసి లేబర్ కోడ్‌లను తేవడం వలన వెల్ఫేర్ బోర్డుకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీశైలం, కోటేశ్వరరావు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, దుర్గారావు, సర్వన్, యాకయ్య, లాలు, రాము, వెంకన్న, పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలి

*మహబూబాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*

ప్రభుత్వాలు అటవీ చట్టానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె. బాబన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెంలో ఈ నెల 29న పాకాల కొత్తగూడెంలో జరిగే సంఘ జిల్లా సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలు ఆదివాసి గ్రామాలలో ఆదివాసుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్య



క్రమంలో నాయకులు బొల్లి లక్ష్మయ్య, బుర్కా దేవేందర్, సోలం నారాయణ, యాకయ్య, ప్రభు, రవి, నారాయణ, తాజ్, పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు

*మహబూబాబాద్ ప్రభాతవార్త:*

ప్రతి ఒక్క వినియోగదారుడు సెంట్రల్ కన్స్యూమర్ ఫోరం అథారిటీ చట్టం 2019 ప్రకారం వారి హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మంగళంపల్లి హుస్సేన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు జాతీయ మానవ హక్కుల న్యాయసేవా సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆలిండియా ప్రజలు ఎవర్ పార్టీ అధ్యక్షులు బట్టు శ్రీనివాస్‌తో కలిసి మంగళంపల్లి హుస్సేన్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈ నెల 30న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో



ఇల్లందులో జరగబోవు రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు కు ప్రతి ఒక్కరు హాజరు కావాలని కమిటీ సభ్యులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ప్రసాద్, బద్దె వీరభద్రం, అజ్మీర్, సురేష్, బాలు నాయక్, అశోక్, దిలీప్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి మండల కార్యదర్శిగా జనార్ధన్

*గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:*

ఏఐటియుసి మండల నూతన అద్యక్ష, కార్యదర్శులుగా పచ్చిపాల నాగయ్య, దూపాటి జనార్ధన్,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడిసమస్యల పరిష్కారంలో అలుపెరగని పోరాటాలు సాగిస్తుందన్నారు.




## బాణసంచా దుకాణాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రం



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

దీపావళి పర్వదినాన్ని పురష్కరించుకొని పట్టణంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల వద్ద ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్స కేంద్రం ఆదివారం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో బాణసంచా దుకాణం వద్ద జరిగిన ప్రమాదం దృష్టిలో ఉంచుకొని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తగా బాణసంచా దుకాణాల దగ్గర ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుకు సత్వరమే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

## జాజికాయ సాగుకు తుమ్మల శ్రీకారం

*దమ్మపేట, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన వ్యవసాయ క్షేత్రంలో మొట్టమొదటి సారిగా జాజికాయ సాగుకు శ్రీకారం చుట్టారు. మండలంలోని గండుగులపల్లి సమీపంలో గల తుమ్మల వ్యవసాయ క్షేత్రంలో తుమ్మల జాజికాయ సాగును ప్రారంభించారు. కేరళ రాష్ట్రంలో మాత్రమే పండే జాజికాయ సాగును ప్రప్రథంగా తుమ్మల తన వ్యవసాయ క్షేత్రంలో సాగుకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇటీవల ఈ పంటను ఆంధ్రాలో కొన్ని ప్రాంతాల్లో పండిస్తుండగా మంచి ఫలితాలు వస్తున్నాయని ఈ క్రమంలో ఈ ప్రాంతంలో కూడా వీటిని పండించాలనే ఉద్దేశ్యంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగిందని తుమ్మల తెలిపారు. జాజికాయ పామాయిల్, కొబ్బరి వంటి పొలాల్లో అంతర్ పంటగా కూడా వేయవచ్చునని కొందరు రైతులు చెబుతున్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*



చిన్నతనంలో కలిసి చదువుకొని, వివిధ హోదాలలో ఉన్న కొంతమంది బాల్యమిత్రులు ఆదివారం మండలంలోని జంగిలిగొండ గ్రామానికి చెందిన వారి బాల్య మిత్రుడు ఎస్‌కె. జాని ఆరోగ్య పరిస్థితి బాగోలేక కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న క్రమంలో 1988-89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి కలిసి చదువుకున్న మిత్రులు జాని కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.

# గ్రామాల్లో తగ్గిన దీపావళి సందడి

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 23*

ఒకపుడు గ్రామీణ ప్రాంతాల్లో దీపావళి పండుగ వచ్చిందంటే టపాసులు, బాణాసంచా మోతతో దీపాల వెలుగులతో కళకళ లాడుతూ ఉండేవి, ఇటీవల కొంత కాలం నుండి గ్రామాల్లో దీపావళి సండి తగ్గుముఖం పడుతుంది. ప్రదానంగా బాణాసంచా ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో దుకాణాలకు అనుమతి తీసుకునే క్రమంలో అనేక మంది గ్రామాల్లో విక్రయాలకు వెనుకంజ వేస్తున్నారు కారేపల్లిలో బాణాసంచా దుకాణాల ఏర్పాటకు ఖమ్మం పోలీసు కమీషనర్





నుండి అనుమతులు తీసుకుని పోలీసు సిబ్బంది ఎంపిక చేసిన స్థలాల్లోనే విక్రయించాల్సి ఉంది. స్తానిక జిలా ్లపరిషత్, జూనియర్ కళాశాల ఆవరణలో పలు దుకాణాల ఏర్పాటుకు అనుమతులు పోలీసు అధికారులు ఇచ్చారు గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో భారీగా వర్షాలు పడి రెండురోజుల నుండి తగ్గుముఖం పట్టాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఉదయం,సాయంత్రం సమయాల్లోనే విక్రయాలు జరుపుతుంటారు.

# కోతుల దాడులతో భయాందోళనలు ప్రజలు, రైతులు

## -గ్రామాల్లో కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 23*

సింగరేణి మండలంలో కోతుల బీభత్సం రోజురోజుకు పెరిగిపోతుంది.పలు ప్రాంతాలలో కోతులు దాడులు చేసిన సంఘటనలో పలువురికి గాయాలవుతున్నాయి. రోజురోజుకు వానరాల దాడులు పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం గ్రామాల్లో నడిచి వెళ్లేందుకు కూడా భయపడుతున్నారు. రాత్రి సమయాల్లో సైతం విద్యుత్ దీపాల వద్ద కోతులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇటీవల కాలంలో మాదారం, పేరుపల్లి, ఇతర ప్రాంతాలలో కోతులు ఇళ్లల్లో ఉన్న పలువురిని గాయపరచడంతో ఆసుపత్రి పాలయ్యారు. ఇకపోతే పంట పొలాల పరిస్తితి దయనీయంగా మారింది. వరి పొలాల్లో వరి ఈనె దశలో ఉన్న తరుణంలో పంట చేలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. దుకాణాల నుండి





సామానులు తీసుకునేవారి పైనా పిల్లలపైనా కోతులు అకారణంగా దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కోతులను పట్టుకునే విషయంలో పంచాయతీలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ వెనుకాడుతున్న కారణంగా ఆయా గ్రామాలలో విలేజి డెవలప్‌మెంట్ కమిటీలకు బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీలకు వచ్చే నిదులే తమ పర్యవేక్షణకే సరిపోవడంలేదని కోతుల పట్టివేసేందుకు ఎక్కడ నుండి నిధులు సమకూర్చాలని పలువురు సర ్పంచ్‌లు అంటున్నారు. కారేపల్లిలోగల కెజిబివిలో పక్కనే వరద కాలువ ఉండటంతో పాటు విపరీతమైన చెట్లు ఉన్నాయి. దీంతో విద్యాలయ ప్రాంగణంలోనే విపరీతమైన కోతులు సంచరిస్తుండటంతో బాలికలు తీవ్ర ఇబ ్బందులు పడుతున్నారు. భోజన సమయంలో ఏ మాత్రం ఆదమరిచినా అన్నం ప్లేట్లను ఎత్తుకుని కోతులు తీసుకెళ్తున్నాయి. ఇకపోతే కారేపల్లి స్తానిక జిల్లా పరిషత్ పాఠశాల, బిసి కాలనీ, రైల్వే స్టేషన్ బజారులో వందలాది కోతులు రహదారి మార్గంపైనే సంచరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా ఆయా పంచాయతీల్లో కోతుల బెడద నివారించే క్రమంలో చర్యలు చేపట్టాలని స్తానికులు కోరుతున్నారు.

# అనారోగ్య విద్యార్థికి ఆర్థిక సహాయం

*వైరా,అక్టోబర్23,ప్రభాతవార్త:*

అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న పేదవారికి ఆర్థిక సహాయాన్ని అందించడంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ముందుంటుందని, దేశంలో ఏ క్లిష్ట పరిస్థితి వచ్చినా ఎదుర్కోవడానికి లయన్స్‌క్లబ్ ఆర్థిక సహాయాలు అందజేస్తుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ 320 జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు తెలిపారు. వైరాలోని స్థానిక నంబూరు మధు మిల్లు నందు జరిగిన జిల్లా గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా ఆయన పాల్గొనానరు. తాటిపూడి గ్రామానికి చెందిన రోజువారి కూలి నువ్వల సురేష్ కుమారుడు నువ్వల ప్రభ చదువులో రాణిస్తూ ఆకస్మాత్తుగా కాళ్ళు, చేతులు పడిపోవడంతో, హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రులు యందు చికిత్సకు సరైన వైద్యం దొరకక ఇబ్బందిపడుతున్న విషయాన్ని తాటిపూడి ఉపాధ్యాయుడు పెనుగొండ ఉపేంద్రరావు చొరవతో వైరా, తల్లాడ, కల్లూరు సభ్యుల ద్వారా రూ.28వేలను వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ జిల్లా



గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి బండసాగర్‌రెడినడ, కోశాధికారి దుబ్బాక వెంకటరెడ్డి, రీజియన్ చైర్మన్ దారా శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్ నంబూరు మధు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, ట్రెజరర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్, మైక్రో క్యాబినెట్ సభ్యులు మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, జిల్లా సభ్యులు నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, సభ్యులు షేక్ పాషా, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, రాయపూడి రజిని, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి సత్యంబాబు, చింతనిప్పు వెంకటయ్య, కట్టా శేఖర్, కాటేపల్లి రామకృష్ణ, కొణతాలపల్లి సుబ్బారావు, ఉపేంద్రరావు, ఏడునూతల బుచ్చిరామారావు, మధిర, కల్లూరు, తల్లాడ, వైరా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి ఎదుగుదలకు ఉపాధ్యాయుడే దిక్సూచి

*నల్లబెల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

విద్యలో రాణించిన ప్రతి వ్యక్తికి ఆ విద్య నేర్పిన ఉపాధ్యాయుడే దిక్సూచి అని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రైవేటు ఉపాధ్యాయుడు మామిడాల ఉమేష్‌ను శాలివాహన సంఘం(కుమ్మరులు) ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ రాజారాం మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యలో రాణిస్తే ఎంతటి కష్టతరమైన సమస్యనైనా పరిష్కరించి అధిగమిస్తాడని ఆయన గుర్తు చేశారు. విద్యార్థుల ఎదుగుదలకు కారకులైన ఉపాధ్యాయులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు అందరి కంటే ఎక్కువగా గర్వపడేది, సంతోషించేది ఉపాధ్యాయులే అని ఆయన తెలిపారు.




## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 23*

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగు అనంతరాములు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని టిపిసిసి సభ్యులు దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. దైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని మృతుని భార్య పద్మ, కుమారులు శ్రీనివాస్,కుమార్తె స్వాతిలను ఓదార్చి భరోసా కల్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పొడుగు సత్యనారాయణ, చెన్నయ్య, ఉపసర్పంచ్ వెంకన ్న, ఈసం ఇందిర, పొడుగు రమేష్, సూరిబాబు, లాకావత్ నందా, దారావత్ రాందాస్, మాజీ సర్పంచ్ సూరపాక అనసూర్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత్ గెలుపుతో వైరాలో సంబరాలు

*వైరా,అక్టోబర్23,ప్రభాతవార్త:*



వైరా పాత బస్టాండ్ సెంటర్ నందు ఆదివారం క్రికెట్‌లో భారత్ గెలుపుతో జాతీయ జెండా పట్టుకొని సంబరాలు నిర్వహించారు. భారత్ పాకిస్థాన్‌ల మధ్య జరిగిన క్రికెట్ పోటీల్లో భారత్ గెలవడంతో వైరా పాత సెంటర్‌లో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్‌తో పాటు మరికొందరు జాతీయ జెండా పట్టుకొని ఆనందోత్సవాలను నిర్వహిస్తూ భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ మిట్టపల్లి నాగి, జాలాది రామక్రిష్ణ, బాబా షరీఫ్, నాగేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలి

*వైరా,అక్టోబర్23,ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ సంస్థలకు చెందిన ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులందరికీ డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవనం నందు మద్దినేని రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యర్రా బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు 5లక్షల మంది ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలోని డిపాజిట్లు సుమారు రూ.500కోట్లు ఉంటే, రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ సంస్థలకు చెందిన ఆస్తుల విలువ సుమారు రూ.1000కోట్లు ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెల్లిస్తున్న విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులను చెల్లించాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మానవతా దృక్పథంతో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, ప్రధాన కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, నాయకులు మునుగంటి వీరుబ్రహ్మాచారి, ఎన్.అనసూర్య, ఎన్.హైమావతి, వి.రాజు, పి.రాంబాబు, బి.వీరప్పయ్య, ఏ.నీరజా కుమారి, ఏ.భారతి, రాజకుమారి, కట్ల సతీష్ పాల్గొన్నారు.

# ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



*చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

కావాల్సిన రుణాలు మంజూరు చేయాలంటూ ఇబ్బంది పెడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని జల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళా సంఘాల బాధ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయం వద్ద ఆదివారం ఆందోళన చేపట్టి అనంతరం ఫిర్యాదు చేశారు. ఇదే గ్రామానికి చెందిన కాట కుమారస్వామి అనే వ్యక్తికి గతంలో రూ.1లక్ష రుణాలు వచ్చాయన్నారు. అవే కాకుండా మరో మూడు లక్షలు ఇవ్వాలని సీఎను బెదిరింపులకు గురి చేస్తున్నాడన్నారు. అంతేగాక కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు. దీనిపై గతంలోనే అధికారులు విచారణ చేపట్టి సమాచారం ఇచ్చారన్నారు. అధికారుల సూచనలు, ప్రభుత్వ నిబంధనల మేరకు సంఘాలను కొనసాగిస్తున్నామన్నారు. అంతేగాక అవినీతి ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అంతేతప్పా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేయడం మంచిదికాదన్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కద్దూరి హైమ, భవాణి గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు మల్లికాంబ, తండ సుజాత, స్వరూప, ఎండి.ఫర్జానా, గొర్రె సరిత, విద్య, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# మేపా మండల అధ్యక్షుడిగా కోటి ముదిరాజ్

*నల్లబెల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన రావుల కోటి ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మేకల మోహన్‌ముదిరాజ్‌ను, ఉపాధ్యక్షులుగా ఎల్లబోయిన వినయ్, డ్యాగల కృష్ణ, కోశాధికారిగా మేకల రవీందర్, ప్రచార



కార్యదర్శిగా మేకల నరేష్, న్యాయ సలహాదారుగా గుండాల విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా మోటం క్రాంతి కుమార్, గిరబోయిన ముకేష్, పెండ్యాల అమరేందర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను జిల్లా కమిటి ఉపాధ్యక్షుడు గండు చిరంజీవి ముదిరాజ్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ యువత అన్ని రంగాల్లో రానించి సమాజంలో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఇవన్నిటికి విద్య ఒక్కటే పరిష్కారమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, బోనాల రమేష్, డివిజన్ అధ్యక్షులు గోనెల బిక్షపతి, సాంబరాజు, పిట్టల రాజు, నగేష్, నరేష్, రవీందర్, రాజేష్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

*చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్(నెంబర్‌వన్ కాలనీ)లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ఆదివారం ఉదయం భూమి పూజ చేశారు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య పూర్తి సహకారంతో చేపట్టే విగ్రహ నిర్మాణ పనులను టిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుకు కృష్ణచైతన్య ముందుకు రావడం సంతోషమన్నారు. తెలంగాణ ఏర్పాటుకు సూచిక అయినటువంటి తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. కాగా విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత కృష్ణచైతన్యను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగిలి సదయ్య, ఎస్సీ సెల్ అద్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, బోడ మురళీనాయక్, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ



ఇన్‌చార్జి నర్మెట్ట యాదగిరి, ఆకులపల్లి ఉప్పయ్య, యూత్ గ్రామ అద్యక్షుడు పైస సారంగం, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు మందుల సాగన్, నవీన్, అనిల్, అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌పై ఇండియా గెలుపు
## అంబరాన్ని అంటిన యువత సంబరాలు



*నల్లబెల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా ఆదివారం చీరకాలపు అభ్యర్థి పాకిస్థాన్‌పై భారత్ విజయ దిందుబి మోగించడంతో మండల కేంద్రంలోని యువత సంబరాలు అంబరాన్ని అంటాయి. టీ 20 క్రికెట్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై ఇండియా గెలుపొందిన నిమిషాలలోనే యువత మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు బానాసంచా పేల్చి భారత్‌మాతకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యువత, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీలతో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి



*నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

విద్యార్థుల ప్రతిభ వెలికితీయడానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నెక్కొండ మండల మొదటి వార్డు సభ్యులు ఈదునూరి మాలతి అన్నారు. ఈ రోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నెక్కొండ మండల స్థాయి కబడ్డీ పోటీలను నెక్కొండ మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించడం జరిగింది. నెక్కొండ మండల కార్యదర్శి నితిన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెక్కొండ మండల మొదటి వార్డు సభ్యులు ఈదునూరి మాలతి, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈదునూరు వెంకన్న, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ హాజరయ్యారు.




## టీమ్ ఇండియా గెలుపుపట్ల సండ్ర శుభాకాంక్షలు

*కల్లూరు,అక్టోబర్ 23, ప్రభాతవార్త*

ఆదివారం జరిగిన ఇండియా, పాకిస్తాన్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించడటం పట్ల టీమ్‌కు సత్తుపల్లి శాసనసభ్యులు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సారి వరల్డ్ కప్ సాధించాలని కోరుకుంటూ, భారతీయులకు ఒక రోజు ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామపంచాయితీ ఎంప్లాయిూస్ డివిజన్ స్థాయి కమిటీ



*పెనుబల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎంప్లాయిూస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ ఎంప్లాయిూస్ సత్తుపల్లి నియోజకవర్గ డివిజన్ స్థాయి కమిటిని శనివారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులుగా దాసరి చెన్నారావు గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆదూరి వీరయ్య, కార్యదర్శిగా కొప్పుల ఆంజనేయులను ఎన్నుకున్నారు.

## మృతిచెందిన గీతాకార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



*నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి చనిపోయిన వల్లాల నందయ్యగౌడ్ కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం మంజూరి చేసి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మృతి చెందిన నందయ్య గౌడ్ ప్రార్థీవదేహం వద్ద నివాళ్లు అర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను రమేష్‌గౌడ్ పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గీతవృత్తి రోజు రోజుకు ప్రమాదకరంగా మారిందన్నారు. తాటిచెట్టుపై నుంచి పడిన గీతాకార్మికులకు ఆర్థికసహాయం అందించే మెడికల్‌బోర్డు ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గీతాకార్మికులకు ఇబ్బందిగా మారిన మెడికల్ బోర్డు రద్దు చేయాలని గీతాబందు పథకం ప్రవేశపెట్టాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కోమాండ్ల జయ గోపాల్‌రెడ్డి, వల్లాల శ్రీహరిగౌడ్, వల్లా కర్ణాకర్‌గౌడ్, రాక రాజలింగం గౌడ్, వల్లా అంకూస్ గౌడ్, సల్ల రాజేందర్‌గౌడ్, తోటకూరి ఐలయ్యయాదవ్, వల్లాల రాజుగౌడ్, వల్లాల జనార్ధన్‌గౌడ్, వల్లాల రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని శంకరంతండా గ్రామంలో మృతుడి కుటుంబానికి స్థానిక టిఆర్ఎస్ మండల నాయకులు భూక్య లింగం నాయక్ అండగా నిలిచారు. ఆదివారం ఉదయం గుగులోతు బిచ్యా అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల నాయకుడు తండాకు చేరుకొని బిచ్యా మృతిపట్ల విచారం వ్యక్తం చేసి తనవంతు సహాయంగా రూ.6వేలు అందించి మనోధైర్యం కల్పించారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాలి

## -వాసవి క్లబ్స్ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ అవునూరి శివలీల వెల్లడి



*నేలకొండపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ అవునూరి శివలీల వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు వాసవి క్లబ్స్ డిస్ట్రిక్‌వి 106ఏ రీజియన్ సిక్స్ అవార్డ్స్ జయశ్రీ రీజియన్ కాన్ఫరెన్స్ సేవా పురస్కారాలు 2022 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ అవునూరి శివలీలను ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసిన క్లబ్‌లలో సూపర్ బెస్ట్ క్లబ్‌లను ఎంపిక చేసి అవార్డులను అందచేసారు. సూపర్ బెస్ట్ క్లబ్స్ అవార్డు ్న పొందిన వారిలో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపలి ్ల క్లబ్ అధ్యక్షుడు దోసపాటి రామకృష్ణ, స్దానిక వనిత భక్తరామదాసు క్లబ్ అధ్యక్షురాలు కొత్తా కరుణ, వాసవి క్లబ్ రాజేశ్వరపురం అధ్యక్షుడు కందుకూరి సోమశేఖర్, కన్యకాపరమేశ్వరీ క్లబ్ వనిత ముదిగొండ, కూసుమంచి, నాయకన్‌గూడెం, 2020 నేలకొండపలి ్ల, జక్కేపల్లి క్లబ్‌లకు అవార్డులను ముఖ్యఅతిధి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ అవునూరి శివలీల చేతుల మీదుగా అందచేసారు. ఈ ఏడాది రూ.10 లక్షల సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను ఆయా క్లబ్‌లకు బెస్ట్ అవార్డులను అందచేసారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ సిల్వర్ కేసిజిఎఫ్ ఇంటర్నేషనల్ డైరక్టర్, శ్రేయోభిలాషి వాసవి ప్రధాత రేగూరి హనుమంతరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌లు దారా నర్సింహరావు, దమ్మపేట వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, జిల్లా వైస్ గవర్నర్, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, స్ట్రెంత్ సంతోషం జిల్లా ఆఫీసర్ దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, రీజియన్ చైర్మన్ తెల్లాకుల జయశ్రీ, జోన్‌చైర్మన్ తెల్లాకుల అశోక్, జోనల్ చైర్మన్ అర్వపల్లి రామకృష్ణ, కాన్ఫరెన్స్ చైర్మన్ ఈగా అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బీరోలు గ్రామంలో పూసల సంఘం వన సంబురాలు

*తిరుమలాయపాలెం,అక్టోబర్ 23, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బీరోలు గ్రామంలో పూసల సంఘం ఆద్వర్యంలో వన సంబురాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పూసల సంఘం సభ్యులు గ్రామ సమీంపలోని ఉన్న వెంచర్లలో సంఘ సభ్యులంతా వన ఆత్మీయ సమ్మెళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్దానిక ఎస్సై వరాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.... పూసల సంఘంలో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ ఉద్యోగాలు సాధించిన వారికి ఎంతో ఘనంగా సన్మానించినందుకు ఎంతో అభినందనదాయకమని ఆయన అన్నారు. గ్రామంలో పుట్టి ఉన్నత ఉద్యోగాల్లో వివిధ పట్టణాలలో ఉన్న వారిని కూడా సమాచారం అందించి తమ గ్రామానికి పిలిపించి వారిని సన్మానించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పూసల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బత్తిని జగన్మోహన్‌రావు సహకరించారు. పూసల కులంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువులు చదువుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు ఎస్సైగా పనిచేసునతన్న బత్తిని రంజిత్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని సత్యనారాయణ, తెప్పన కజరయ్య, బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



*నేలకొండపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

శ్రీఅంబికా హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ రెడ్యం నాగనర్సి రెడ్డి సౌజన్యంతో సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు ఆధ్వర్యంలో ఆదివారం మండ్రాజుపల్లి గ్రామం లోని రైతువేదిక నందు జరిగిన ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ శిభిరాన్ని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా వజ్జా రమ్య, మండ్రాజుపల్లి గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ ప్రారంభించారు. ఈ వైద్య శిభిరంలో దాదాపు 150 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ శిభిరంలో భవాని హస్పిటల్, శ్రీవిజయలక్ష్మీ హస్పిటల్, అక్షయ కంటి హస్పిటల్, శ్రీపెరంబదూర్ డెంటల్ హస్పిటల్‌కు చెందిన వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనిఆవాసరావు, మరికంటి రేణుబాబు, మండ్రాజుపల్లి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్‌లు తోళ్ళ బుచ్చాలు, తుమ్మా ఉపేందర్, వీరబాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 3వ మహాసభలను విజయవంతం చేయండి

*ముదిగొండ,అక్టోబర్ 23, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ముదిగొండతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతాం చేయాలని కోరుతూ ముదిగొండ మండల వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ ఆద్వర్యంలో వాల్‌పెయింటింగ్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ.... పేద, మధ్య తరగతి ప్రజలపై అతిగా బారాలను మోపే మోడీ సర్కారుపై పోరాటం రూపొందించాలనే లక్ష్యంతోనే జరుగుతునన ఈ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో



మండల వైస్ ఎంపీపీ మంకెన దామోందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెల్పుల భద్రయ్య, మండల నాయకులు మందరపు వెంకన్న, ఇరుకు నాగేశ్వరరావు, టీఎస్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా 'కందికొండ'

*నేలకొండపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*



టిడబూ ్యజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా నేలకొండపలి ్లకి చెందిన సీనియర్ జర్నలిస్టు కందికొండ శ్రీనివాసం ావు ఎన్నికైనారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన కందికొండ శ్రీనివాసరావును పలువురు జర్నలిస్టులు అభినందించారు.

## పదవీ విరమణ పొందిన సైనికునికి ఘన సన్మానం



*రఘునాథపల్లి,అక్టోబరు 23, ప్రభాతవార్త:*

భారత సైన్యంలో 17సంవత్సరాలు దేశానికి విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన కన్న ఆంజనేయులుకు వారి స్వగ్రామం అయిన బానాజీపేట గ్రామంలోఘనంగా సన్మానించారు.ఆదివారం ఆంజనేయులు తో కలిసి చదువుకున్న భానాజీపేట పాఠశాల విద్యార్థులు అభినందన సభ ఏర్పాటుచేసి సన్మానించారు. పదవీ విరమణ అనంతరం విద్యాప్రతిభకు తగిన ఉద్యోగంలో చేరి సమాజసేవపట్ల ఆసక్తిచూపిస్తు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## అనారోగ్యంతో హోంగార్డు మృతి

*భీమదేవరపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త :*

మండలంలోని ముత్తారం గ్రామంలో అనారోగ్యంతో గబ్బిట రమేష్ అనే హోంగార్డు మృతి చెందాడు. గత 15 సంవత్సరాలుగా హన్మకొండ జిల్లా వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ హఠాత్తుగా మృతి చెందాడు. మృతుడికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు.

## ప్రత్యేక జాగ్రత్తలు వహించి బాణాసంచా పేల్చాలి



*గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:*

దీపావళి పండుగ సందర్బంగా ప్రజలు, పిల్లలు బాణాసంచా కాల్చడానికి ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని ఎస్సై బాణోత్ వెంకన్న సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు టపాసులు అమ్మకంపట్ల నిబంధనలు పాటించాలని, ఎటువంటి అపాయం జరగకుండా షాపువద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, దుకాణ యజమానికి సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

## ఓంకార్ ఆశయాలను కొనసాగించాలి

*నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

"ఓంకార్ ఆశయాలను కొనసాగించాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి సొల్లేటి సీతారాములు అన్నారు. ఆదివారం ఓంకార్ 14వ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు అసెంబ్లీ టైగర్ మాజీ ఎమ్మెల్యే, సమాజిక వేత్త ఓంకార్ అన్నారు.

## రాష్ట్ర మహసభల కోసం విస్తృత ప్రచారం చేయండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను జయప్రదం చేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సంఘం నాయకుడు దుగ్గి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల సిపిఎం పార్టీ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ మహసభల ప్రచారం లో భాగంగా సెమినార్లు, మైకు ప్రచారం, పోస్టర్‌ల ఆవిష్కరణ, కరపత్రాల పంపిణీ చేపట్టాలని ఆయన చెప్పారు. ఇంటికో బండి చొప్పున వేలాదిగా తరలి వచ్చి మహసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల పార్టీ ఇంచార్జ్ గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, సిరికొండ ఉమామహేశ్వరి, దేగల వెంకటేశ్వరరావు, బండి రామ్మూర్తి, పెద్దిరాజు నర్సయ్య, రాసాల నవీన్, శివరాజు, బలుసు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆత్మీయతను పంచడమే ఆరోగ్య రహస్యం

**- అమృతవల్లి తాయారమ్మ శతాబ్ది జన్మదినోత్సవ ఆత్మీయసన్మానంలో ప్రభుత్వవిప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్23ః** లయన్స్‌క్లబ్ మణుగూరు వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లారిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి సుందరయ్యనగర్‌లో మాదిరెడ్డి అమృతవల్లి తాయారమ్మ శతాబ్ధి(100 సంవత్సరాలు) జన్మదినోత్సవ ఆత్మీయసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై మాట్లాడుతూ.. మాదిరెడ్డి తాయారమ్మ శతాబ్ధి జన్మదినోత్సవ వేడుకలకు హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మణుగూరులో పిల్లారెడ్డి హరిబాబు కుటుంబం సామాజికసేవకు, ఉన్నతమైన ప్రేమానురాగ కుటుంబ విలువలకు నిదర్శనమన్నారు. అందరికి ఆత్మీయతను పంచడం, కలివిడిగా జీవించడం, చెరగని చిరునవ్వే తాయారమ్మ ఆరోగ్యరహస్యం అన్నారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగం గా మణుగూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దండా రాధాకృష్ణ ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం మొండికుంటకు చెందిన బిందుప్రియ ఉన్నత చదువుల కోసం రూ.10వేలు, మణుగూరుకు చెందిన టీవీ.రమణకు రూ.10వేలు ఆర్ధిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ మణుగూరు సెక్రెటరీ తారా ప్రసాద్, ఎం.నాగేశ్వరరావు, గాజుల పూర్ణ చందర్‌రావు, వన్నం కృష్ణమోహన్, షేక్ మీరా హుస్సేన్, నాగేశ్వరరావు, బేతంచర్ల వెంకటేశ్వరరావు, పిల్లారిశెట్టి భాణుమతి, ఉమ, నీలిమ, అడపా అప్పారావు, షేక్ బాబ్‌జానీ, తాయారమ్మ కుటుంబసభ్యులు, పట్టణప్రముఖులు ఉన్నారు.



## పేదలకు భరోసా కల్పించిన పొంగులేటి

**అశ్వాపురం,అక్టోబర్23,ప్రభాతవార్త.** ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆదివారం మొండికుంటలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మండలంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పొంగులేటి పరామర్శించి ఆర్ధికసాయం అందజేశారు. ముందుగా, నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి మాతృమూర్తి రామనర్సమ్మ జ్ఞాపకార్ధం తుమ్మలచెరువు, వెంకటాపురం పంచాయితీలకు అందజేసిన ఫ్రీజర్‌ను పొంగులేటి చేతులమీదుగా ప్రారంభింపజేశారు. ఇటీవల మరణించిన గొందిగూడెం ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ భర్త నర్సింహారావు దశదిన కర్మలలో పాల్గొని, మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. చింతిర్యాల క్రాస్‌రోడ్డులో ఇటీవల మృతిచెందిన గర్భవతి కణితల భవాని దశదిన కర్మలకు హాజరై, మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీలు కమటం నరేష్, ఏనిక రవి, గొందిగూడెం సర్పంచ్ పాయం భద్రమ్మ నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత



**-ఏఎస్పీ రోహిత్‌రాజ్**
**-పోలీసుల ఆధ్వర్యంలో విజయవంతమైన ఉచిత మెగా వైద్యశిబిరం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని దుమ్ముగూడెం మండల పరిదిలోని పెద్దఆర్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిభిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలోని వివిద గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజల కోసం ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ రోజు మనమంతా స్వేచ్ఛావాయువును ప్రశాంతంగా పీల్చుకోగలుతున్నామని, నిత్యం ప్రజల రక్షణకై సమసమాజ స్థాపన కొరకు పాటుపడి దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలు మరువలేనివని ఏఎస్పీ అన్నారు. సంఘ విద్రోహ శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమం కొరకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు పట్ల అప్రమత్తంగా ఉండి శాంతిభద్రతలకు భంగం కలిగించినట్లు అయితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్యశిభిరం సురక్ష మల్టీ స్పెషాలిటీ హస్పిటల్స్, సహస్ర చిల్డన్స్ క్లినిక్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో సుమారు 500ల మంది వైద్యపరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. ఏజెన్సీ లోని పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్యశిభిరం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, ఎస్సైలు రవికుమార్, కేశవ్, వైద్యబృందాన్ని భద్రాచలం ఏఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, స్థానిక సర్పంచ్ కొర్సా సునీత, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, మండలంలోని పలువురు ప్రజాప్రతినిదులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు కలెక్టర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు

**కొత్తగూడెం, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ కుటుంబంలో ఆనందపు వెలుగులు విరజిమ్మాలని, బాణసంచాలు కాల్చే సందర్భంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలని, అజాగ్రత్త ప్రమాదాలకు దారితీస్తుందని అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ఏజెన్సీ ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రూ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



సంస్కృతికి ప్రతిబింబంగా జరుపుకునేది పండుగలని, వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి, సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీపాల దీపావళి అని, ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని వారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిలుగు, వెలుగుల, రంగుల, దీపావళి చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందంగా జరుపుకోవాలని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోని ఆదివాసీ గిరిజన కుటుంబాలు దీపావళి పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని, నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతని పీడ వదిలిన ఆనందంతో ప్రజలు దీపావళి పండుగ చేసుకుంటారని, అలాగే లంకలో రావణుని సంహరించిన శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు ప్రజల ఆనందోత్సవాల మధ్య దీపావళి చేసుకున్నారని, చీకటిని పారదోలుతూ వెలుగులోని తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా ప్రజలు దీపావళి పండుగను చేసుకుంటారని ఆయన తెలుపుతూ, గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో పనిచేయుచున్న ఆశ్రమ పాఠశాల, గురుకులాలు, కళాశాలలో, విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాల్‌లకు, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయుచున్న ఉద్యోగులకు వారి కుటుంబాలకు అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, ముఖ్యంగా పిల్లలు టపాసులు, బాణాసంచాలు, ఇతర మందు గుండు సామాగ్రి విషయంలో జాగ్రత్తలు పాటించేలా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన తెలుపుతూ మరొకసారి అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు అని ఆయన అన్నారు.

## జాతీయస్థాయి సీనియర్ ఉషు పోటీలకు జిల్లా క్రీడాకారులు

**ఖమ్మం,అక్టోబర్ 22ప్రభాతవార్త:** ఈ నెల 16న హైదరాబాద్‌లోని ఉషు ట్రైనింగ్ హాల్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉషు సెలక్షన్ నందు ప్రతిభకనబరిచిన ఇద్దరు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. వీరు జాతీయస్థాయి ఉషు పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 28 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు 31వ సీనియర్ నేషనల్ ఉషు జాతీయస్థాయి మెన్, ఉమెన్ చాంపియన్‌షిప్ పోటీలు జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లోని ఇండోర్ స్టేడియం నిర్వహించబడతాయి. ఈ జాతీయ స్థాయి పోటీలకు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం క్రీడాకారులడు పిల్లరాజు, 90ప్లస్ కేవైఎస్ విభాగం (సాండా) బాక్సింగ్, యు అనసీయ -వింగ్-చున్ కుంగ్‌ఫు విభాగం, తౌలు విభాగాలలో వీరు జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు. జాతీయ స్థాయి ఉషు పోటీలకు సర్ధార్‌పటేల్ స్టేడియం నుండి ఎన్నికైన వారిని జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, ఉషు కోచ్ ఎం.పరిపూర్ణచారిలు స్టేడియం ఉషు క్రీడాకారులకు గెలుపొందాలని శుభాకాంక్షలు తెలిపారు.